నేటి దినపత్రిక

# సూర్య

మంగళవారం
19 డిసెంబరు
2023
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


# 'ఆరోగ్యశ్రీ' పరిమితి రూ.25 లక్షలకు పెంపు

## పేదలందరికీ ఆరోగ్యశ్రీ సేవలు అందేలా చూడాలి

## వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి కొత్త ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను అందజేయాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి





ఒంగోలు, మేజర్‌న్యూస్ : 'డాక్టర్ వై.ఎస్.ఆర్.ఆరోగ్యశ్రీ' పథకం కింద ఉచిత వైద్యం పరిమితిని రూ.25 లక్షల వరకు పెంచడం ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్‌కుమార్ చెప్పారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సోమవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి డా. వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ కింద అందించే వైద్య కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా అన్ని నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ సహాయ ఖర్చును రూ.25 లక్షల వరకు పెంచే జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి.లతో వీడియో కాన్ఫరెన్స్ పాటు ఎస్.పి మలికాగర్గ్, అడిషనల్ ఎస్.పి. నాగేశ్వరరావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత హాజర య్యారు. అనంతరం జిల్లాలోని లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులను కలెక్టర్, మేయర్ అందిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి కొత్త ఫీచర్లతో కూడిన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులు, బ్రోచర్ పంపిణీతో పాటు ప్రతి ఇంటి లో కనీసం ఒకరికి ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేయిస్తార న్నారు. జిల్లాలో సుమారు 5 లక్షల కుటుంబాలు ఆరోగ్యశ్రీ పరిధిలో ఉన్నాయని చెప్పారు. వారందరికీ కొత్త స్మార్ట్ కార్డులను ఇస్తామన్నారు. ఈ కార్డులో కుటుంబ యజమాని ఫోటోతోపాటు క్యూఆర్ కోడ్ ఉంటుందన్నారు. క్యూఆర్ కోడ్‌ను లబ్ధి దారుల ఫోన్ స్కాన్ చేస్తే ఆ కుటుంబ సభ్యుల ఆరోగ్య వివరాలు, ప్రభుత్వం ద్వారా వారు పొందిన వైద్య సేవలు అందులో ఉంటాయ న్నారు. 3,257 రకాల వ్యాధులు ఆరోగ్యశ్రీ పరిధిలో

మిగతా 3లో

# పేదలకు 'ఆరోగ్యశ్రీ' వైద్యసేవలు జగన్నాటకమే

## ఉచిత వైద్యం రూ. 25 లక్షలకు పెంపు ఎన్నికల జిమ్మిక్కు

## కొండెపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయ స్వామి

సూర్యప్రతినిధి, ఒంగోలు



నాలుగున్నరేళ్లుగా ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసిన సీఎం జగన్‌రెడ్డి ఎన్నికలు సమీపిస్తుండటంతో జిమ్మిక్కులు చేస్తున్నారని కొండెపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి విమర్శించారు. ఇకపై ఆరోగ్యశ్రీ కింద రూ. 25 లక్షల వరకు పెంచి ఉచిత వైద్యం అందిస్తామని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ. వెయ్యి కోట్ల బకాయిలు చెల్లించకుండా పేదలకు కార్పొరేట్ వైద్యం దూరం చేసిన జగన్ రెడ్డి ప్రచార ఆర్భాటాలు చేసుకోవడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. ప్రాణాపాయ స్థితిలో ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందనప్పుడు ప్యాకేజీ ఎంత పెంచితే ఏంటని, అక్కరకు రాని జగన్ రెడ్డి గొప్పలు పేదల ప్రాణాలు నిలబెడతాయా అని ప్రశ్నించారు. మాటల కోతలతో ఆరోగ్య విప్లవం వచ్చేస్తుందా అని నిలదీశారు. ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందక పేదలు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దొరికిన చోటల్లా డబ్బులు తీసుకుని అప్పులపాలవుతున్నారన్నారు. ఇవేమి జగన్‌రెడ్డి కళ్లకు కనిపించడం లేదాని ధ్వజమెత్తారు. తెలుగుదేశం హయాంలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా, సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించామని గుర్తు చేశారు. అలాగే పథకాలను పారదర్శకంగా

మిగతా 3లో





యువగళం చారిత్రాత్మక ముగింపు ఘట్టంలో భాగంగా నారా లోకేష్‌తో పైలాన్ ఆవిష్కరణలో ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలు గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, డోలా బాల వీరాంజనేయస్వామి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎంఎం కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలు

6 లో...

# విదేశీ పర్యాటకుల ఆకర్షణకు ప్రభుత్వ చర్యలేవి?

## పార్లమెంట్‌లో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్ : విదేశీ పర్యాటకుల ఆకర్షణకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నించారు. ప్రపంచ పర్యాటక మార్కెటులో భారతదేశ వాటా పెంపునకు విదేశీ పర్యాట కులను ఆకర్షించుటకు ప్రభుత్వ చర్యల గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి వివరణ ఇచ్చారు. ప్రపంచ పర్యాటక మార్కెటులో భారతదేశ వాటా పెంపుదలకు కేంద్ర పర్యాటక శాఖ వారు ప్రయాణ వాణిద్యం, రాష్ట్ర ప్రభుత్వాలు, విదేశీ మార్కెట్లలోని భాతదేశ సంస్థల సాంఘత్యంతో సమగ్ర మార్కెటింగ్ - ప్రచార వ్యూహం, సమన్వయ ప్రచారంతో ఒక కార్యక్రమాన్ని చేపట్టిందని, దేశంలో వివిధ పర్యాటక ఉత్పత్తుల పెంపుదలకు కేంద్ర పర్యాటక శాఖ ఎప్పటికప్పుడు పరిశ్రమ నిపుణులతోను, సంబంధిత వాటాదారులతో నిమగ్నమై వారి సలహాలను,

మిగతా 3లో

# శిద్దా రాఘవరావు ఇంట వైభవంగా అఖండ పడిభజన



పాల్గొన్న మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు

12 లో...



పూజల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న సర్వ దీక్షాస్వాములు, హాజరైన ప్రముఖులు

మార్మోగిన అయ్యప్పస్వామి, దుర్గాదేవి సంకీర్తనలు, భజనలు

## కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యో గుల సమస్యలను పరిష్కరించాలని కమిటీ సభ్యులు ప్రసాద్ అన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సోమవారం ఎం ఇ ఓ విజయశ్రీ కి వినతి అందజేశారు. ఈ సంద ర్భంగా ఔట్ సోర్సింగ్ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని శాఖలో ఉద్యోగులను రెగ్యులర్ చేసిం దన్నారు. మినిమం ఆఫ్ టైం స్కేల్ అమలు చేసి వేత నాలు పెంచారని, నెలల తరబడి వేతనాలు పెండిం గ్ ఉన్నాయన్నారు. ఎమ్ టి ఎస్ కోసం ఇచ్చిన జిఒ లు అమలు చేయలేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇస్తామని, ఇప్పుడు ఉసేలేదన్నారు. ఉద్యోగ భద్రత పై ఏమి చర్యలు లేవని, ఉద్యోగులను విభజిస్తు అన్ని నిర్ణయాలు అమలు చేస్తున్నారన్నారు. కొన్ని విభాగాలకు అరకొర వేతనాలు పెంచి మమ అనిపించారన్నారు. వినతి పత్రం అందించిన వారిలో ఎపి స్టేట్ సమగ్ర శిక్షా కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసి రాష్ట్ర కమిటి ,వివిధ విభాగాల సంఘాల కమిటీల సభ్యు లు, మండల సభ్యులు ప్రసాద్ ,కె.లక్ష్మీ ,రాజేష్ ,ఏ కె వి బి రెడ్డి, పోతురాజు ,సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 408 వ రోజు అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలు పు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్ప ంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాల యం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 408 వ రోజు బాపట్ల కి చెందిన జంగా రత్తయ్య ఫౌండే షన్ ఆధ్వర్యంలో చిన్న వీరయ్య సహకారంతో దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది.

## స్పందనలో వచ్చిన అర్జీలను అధికారులు వేగంగా పరిష్కరించాలి

**- డిఆర్ఓ పి వెంకట రమణ**



బాపట్ల,మేజర్‌న్యూస్: స్పందన కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని డి.ఆర్.సి. సమావేశ మంది రంలో జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు మా సమస్యలు పరిష్కరించాలని అర్జీల ద్వారా వేడుకున్నారు. అర్జీల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబం ధిత శాఖల అధికారులకు ఆయన సూచించారు. ప్రజల ను కార్యాలయాల చుట్టూ తిప్పిం చుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రభుత్వం నిర్దేశిం చిన నిర్ణయిత గడువులోగా అర్జీలకు పరిష్కార మార్గం చూపాలన్నారు. భూముల సమస్యలపై అధికంగా అర్జీలు వస్తున్నందున అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మంచి సేవలు ప్రజల కు అందించాలన్నారు. అధికారులు నిర్లిప్తంగా వ్యవహ రించరాదన్నారు. అర్జీల పరిష్కారంలో నాణ్యతా ప్రమా ణాలు పాటిస్తే ప్రజల సంతృప్తి స్థాయి మెరుగుతు ంద న్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ జి.రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నా రు.

# ప్రత్యేక హెూదా కోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ విభజన హామీలైన ప్రత్యేక హెూదా ఏపీ పునర్నిర్మాణ చట్టంలో ఆంధ్రప్ర దేశ్ కు కేటాయించిన హామీలు అమలు గురించి కేం ద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి అఖిలపక్షం ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ సమాజ వాది పార్టీ బాపట్ల జిల్లా శాఖ అధ్యక్షుడు మేధ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో సోమవారం నాడు బాపట్ల కలెక్టరే ట్లో ఏర్పాటు చేయబడిన స్పందన కార్యక్రమ ము లో డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.తదుపరి కలెక్టరేట్ ఆవరణలో జరిగిన విలేకర్ల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడు తూ 2014 ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంగా అప్పులలో ఆంధ్రప్ర దేశ్ 58% తెలంగాణకు 42 శాతం రెవెన్యూలో తెలం గాణ 58 శాతం ఆంధ్రాకి 42 శాతం కేటా యించడమే కాకుండా రెవెన్యూ ఎక్కువగా సంపాదించే హైద రాబాద్ ప్రాంతం తెలంగాణకు కేటాయించడం వలన ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా ఇబ్బందులకు గురీ అవుతున్న



విషయాన్ని స్పష్టికరించారు.విభజన సందర్భంగా నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఐదు సంవత్సరాల ప్రత్యేక హెూదా ప్రకటించగా నాటి ప్రతిపక్షం బిజెపి తాము అధికారము లోకి వస్తే పది సంవత్సరములు ప్రత్యేక హెూదా ఇస్తామని ప్రకటిం చారని శ్రీనివా సరావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. బిజెపి అధికారంలోనికి వచ్చిన పది సంవత్సరాల తర్వాత కూడ సాంకేతిక కారణాల దృష్ట్యా ప్రత్యేక హెూదా ఇవ్వకపోవడమే కాకుండా విభజిత హామీలు కూడా నెరవేర్చటలో విఫలమవుతున్న పరిస్థితులలో,ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక హెూదా మరియు విభజిత హామీలు అమలు గురించి రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా కార్యాచరణ రూపొందించాలి అని సూచించాడం గమనార్హం. ఇటువంటి పరిస్థితుల్లో సమాజవాది పార్టీ జాతీయ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వము అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే విధంగా కార్యక్ర మం రూపొందించవలసిందిగా సమాజవాది పార్టీ ఆంధ్రప్రదేశ్ డిమాండ్ చేయ డమైనదిఈ కార్యక్రమ ంలో సమాజవాది పార్టీ మరియు బహుజన నాయ కులు మోర్ల చిన్న వెంకటేశ్వరరావు, దర్శి భాస్కరరావు, శరత్ కుమార్, కొమ్మనబోయిన వెంకట ఫణి కుమార్, నూర్ భాషా నాగూర్, తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీల సమస్యలు తక్షణం పరిష్కరించాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగ న్వాడీల సమస్యలను పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయి వేతనాలు పెంచాలని, గ్రాడ్యుటి అమలు చేయాలని, పెన్షన్ ఇవ్వాలని, రిటైర్మెంట్‌బెనిఫిట్ కల్పిం చాలని, తదితర డిమాండ్స్ తో అనేక మార్లు విజ్ఞప్తి చేశారు. మా సమస్యలుపరిష్కారం చేయని కారణంగా డిసెంబర్ 8 నుండి సమ్మెకు వెళ్తామని నవంబర్ 16 వ తేదీన నోటీస్ ఇవ్వడం జరిగింది సంబంధిత అధికారులకు, ప్రజాప్రతి నిధులకు సమ్మె నోటీసు ఇచ్చాం.నవంబర్ 30న ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్ సమక్షంలో చర్చలు జరిగాయి తిరిగి 11వ తేదీన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమక్షంలో చర్చలు జరిగాయి ప్రధానమైన డిమాండ్స్ మీద సరైన హామీ రానందున 12వ తేదీ నుండి సమ్మెకు వెళ్లడం జరిగింది 12వ తేదీన మళ్లీ చర్చిలకు పిలిచారు. ఐసీడీస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్ చర్చలో కూర్చుని వేతనాలు పెంచేది లేదని సమ్మె విరమించాలని తెలియజేశారు.

**డిమాండ్స్:**

1. కనీస వేతనాలు అమలు చేయాలి.

2.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ మన రాష్ట్రంలో అమలు చెయ్యాలి

3.మినీ సెంటర్లు అన్నీ మెయిన్ సెంటర్స్ గా మార్చాలి

4. రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలకు పెంచాలి, ఆఖరి వేతనం లో 50 % పెన్షన్ ఇవ్వాలి



5.హెల్పర్స్ ప్రమోషన్స్ లో నిబంధనలు రూపొందించాలి, రాజకీయ జోక్యం అరికట్టాలి, ప్రమోషన్ వయసు 50 సం. లకు పెంచాలి

6. సర్వీసులో వుండి చనిపోయిన వర్కర్, హెల్పర్, మినివర్కర్ కుటుంబం లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి

7.రిటైర్మెంట్ వయస్సు 62 సం. ల కి పెంచాలి,వేతనం తో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలి

8.వైఎస్సార్ మెనూ చార్జీలు పెంచాలి, గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చెయ్యాలి

9. పెండింగులో ఉన్న సెంటర్ అద్దెలు, 2017 నుండి టి ఏ బిల్స్ ఇతర బిల్లులు బకాయిలు అన్నీ వెంటనే చెల్లించాలి

10.లబ్దిదాలరులకునాణ్యమైన సరుకులు ఇవ్వాలి, ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చెయ్యాలి

11. యాప్ లు అన్నీ రద్దు చేసి ఒకే యాప్ ద్వారా విధులు నిర్వహించే విధంగా చెయ్యాలి .

## వృద్ధులు, బాటసారులకు అన్నదానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ ఆహార-దాన్ ట్రస్ట్ కొక్కిలిగడ్డ రామరాజు ఆధ్వర్యంలో కర్లపాలెం ఐలాండ్ సెంటర్ లో పేదలు ,బాటసారులకు అందిస్తున్న రాజన్న ప్రసాదం 18 వ వారంకు చేరు కుంది. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రతి సోమవారం అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. ఈరోజు వెజిటబుల్ బిర్యానీ కలియ ,మజ్జిగ అన్నంను పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ తాతపూడి మనోహర్ , బల్లారెడ్డి ,యాసిన్ , దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేసు రాజీకి రానందుకు దాడులు చేయించి ఎదురు కేసులు పెట్టిస్తున్నారని ఎస్పీకి వినతి పత్రం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చుండూరు మం డలం మండూరు గ్రామం కొమరగిరి శ్రీనివాసరావు కుమార్తె లక్ష్మీ ప్రసన్న కొడుకు కిరణ్ కుమార్ కొమ రగిరి జయలక్ష్మి పెట్టిన తప్పుడు కేసు రద్దు చేయాలని ఎస్పీకి వినతి పత్రం అందించారు. కొమరగిరి శ్రీనివాసరావు వృత్తిరీత్యా వ్యవసాయ కూలీగా కుమారుడు కిరణ్ కుమార్ వాలంటరీ కూతురు లక్ష్మీ పసన్న అంగన్వాడి ఆయాగా విధులు నిర్వహిస్తున్నారు కిరణ్ కుమార్ భార్య పద్మ నర్సు గా నియమితులైన అందువల్ల ఆంజనేయ స్వామి గుడిలో మొక్కు తీర్చుకోవడానికి వచ్చి కొబ్బరికాయలు కొట్టి పని మీద తెనాలి వెళ్ళటం జరిగింది. ఆ కొట్టిన కొబ్బరి కాయలు శుభ్రం చేయలేదని కొమరగిరి జయలక్ష్మి తిడు



తుండగా ఎందుకు తిట్టావు అని అడిగినందుకు విచక్షణారహితంగా దాడి చేశారు. దాడి జరిగిన వెంటనే మహిళా పోలీస్ చేస్తే రానికి లక్ష్మీ ప్రసన్న ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే ఎస్సార్ రాణి చుండూరు సిఐ ఫోన్ ద్వారా విషయం తెలియపర చారు. దాడి సమయంలో పక్కనే ఉన్న గాలి శ్రీనివాసరావు పొట్లూరు పోలయ్య ఇరువురు కలిసి108 ఫోన్ చేసి ఆసుపత్రిలో చేర్చారు. కానీ జయలక్ష్మి పెట్టిన తప్పుడు కేసును 192/2023 గా చుండూరు పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు. ఆ తర్వాత నా వద్ద స్టేట్మెంట్ తీసుకొని నాపై జయలక్ష్మి కౌంటర్ కేసు పెట్టినట్టు 193/2023 నాకేసి ఎఫ్ఐఆర్ లో రికార్డ్ చేశారు. ఇదంతా కూడా పూర్వం మాపై దాడి చేసిన అగ్రకులస్తులు తాడివాక. శ్రీనివాసరావు, సత్యానారా యణ పై మేము పెట్టిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు 142 / 2019 జనవరిలో విచారణకు వస్తున్నందున మమ్మల్ని కేసు రాజీకి రావాలని రాణి పక్షంలో ఇలాంటి దాడులు కొనసాగుతూనే ఉంటాయని మమ్మల్ని బెదిరిస్తున్నారు. అని ఎస్పీకి వివరించారు.

# తక్షణమే ఏ. పి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలి

బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల బార్ అసోసి యేషన్ పిలుపు మేరకు బాపట్ల లోని న్యాయవాదులు అందరూ నల్లకోటు ధరించి ప్రదర్శనగా బాపట్ల ప్రధాన వీధులలోకి వచ్చి సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టే ఏ. పి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-27/2023 తక్షణ రద్దు చేయాలని నినదించారు. రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా ప్రవేశపెట్టిన ఏ. పి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్- 27/2023 పై సోమవారం బాపట్ల బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, న్యాయవాదుల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమాలలో స్థానిక అంబేద్కర్ సెంటర్, పాత బస్టాండ్ ప్రాంతాలలో మానవహారాలను ఏర్పాటు చేసి ఏ. పి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్- 27/2023పై నిరసన నినాదాలు చేస్తూ యాక్ట్ పై ప్రజలు నష్టపోవడం విధానాన్ని తెలియజేస్తూ ప్రదర్శనగా వెళ్ళి బాపట్ల ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలాకృష్ణ మాట్లాడుతూ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్న ఏ. పి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్- 27/2023రద్దుపరిచే వరకు న్యాయవాదులందరం పోరాటం చేద్దామని, బార్ అసోసియేషన్ పిలుపు మేరకు న్యాయవాదులు అందరూ పాల్గొన్నందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇదే విధంగా ఈ నెల 22వ తేదీ వరకు వివిధ రూపాలలో జరిగే పోరాటాలలో న్యాయవాదులు అందరం పాల్గొని ఏ. పి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్- 27/2023 రద్దు పరిచేంతవరకు మనవంతు కృషిచేసి సామాన్య ప్రజలకు అండగా నిలబడదామన్నారు. సీనియర్ న్యాయవాదులు నంబూరు నరసింహారావు, పులిపాక రఘురామ్, దద్దుకూరి భాస్కర్, శ్రీరామ మూర్తి, రామినేని వెంకటేశ్వర్లు, నల్లమోతు సుబ్బా



రావు, నందనవనం ప్రసాదరావు, విన్నకోట సత్య ప్రసాద్, బాషా, చలపతిరావు, ఇమ్మడిశెట్టి బాలకృష్ణ, బిల్లా కమలకుమార్, బండి రామ్మూర్తి, సి. హెచ్. ఆంజనేయులు, కే.రవి బాబు,స్టాలిన్ కుమార్, సతీష్ రాజా, కొర్నేల్ , లక్ష్మీనారాయణ, ఫిలిప్, ప్రేమ్ చంద్, వీసా తులసి, లేళ్ళ శ్రీనివాసరావు, మన్సూర్, డి.కిషోర్ బాబు, మహిళా న్యాయవాదులు జి. ఎస్. నాగ మోహిని, నాగలక్ష్మి, ఆకాంక్ష దివ్య తదితర న్యాయ వాదులు పాల్గొన్నారు.

# గిద్దలూరు వైసీపీ అభ్యర్థిగా అన్నా రాంబాబు



## ఎమ్మెల్యే అన్నా తనయుడు డాక్టర్ అన్నా కృష్ణ చైతన్య సోషల్ మీడియా ఆత్మీయ సమావేశంలో వెల్లడి

### ముఖ్య అతిధిగా హాజరైన వైసీపీ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షురాలు రాజిరెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గ వైయస్సార్ సీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు పోటీ చేయుచున్నారని ఎమ్మెల్యే అన్నా తనయుడు, యువ నాయకులు డాక్టర్ అన్నా కృష్ణ చైతన్య అన్నారు. సోమవారం గిద్దలూరు పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో జరిగిన నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షురాలు రాజిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా దివంగత మహానేత వైఎస్సార్ చిత్ర పటానికి వైసీపీ నాయకులు, సోషల్ మీడియా సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల గళం విప్పాలంటే సోషల్ మీడియాది ముఖ్య పాత్ర అన్నారు. పార్టీ సైనికులుగా వైసీపీ సోషల్ మీడియా సభ్యులు కృషి చేసి ఎమ్మెల్యే అన్నా రాంబాబు గారి విజయానికి కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైనాట్ 175 అనే జగనన్న నినాదాన్ని ముందుకు తీసుకెళ్ళి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. జిల్లా వైసీపీ సోషల్‌మీడియా అధ్యక్షురాలు రాజిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అన్నా రాంబాబుకి రాష్ట్రంలోనే అత్యధిక రెండవ మెజారిటీ అందించిన గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు రాబోయే ఎన్నికల్లో కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలిచేలా ప్రతి ఒక్క సోషల్ మీడియా సభ్యులు కృషి చేయాలనీ కోరారు. అనంతరం నియోజకవర్గ వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పులూరి సుధాకర్ రెడ్డి, యువ నాయకులు కృష్ణ చైతన్యని, వైసీపీ జిల్లాఅధ్యక్షురాలిని భారీ గజమాలతో సన్మానించి సత్క రించారు. అనంతరం ఈ నెల 21న ముఖ్య మంత్రి జగనన్న పుట్టినరోజును పురస్కరించుకొని వైసీపీ సోషల్ మీడియా సభ్యులు భారీ కేక్‌ను కట్ చేసి జగనన్నకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ సోషల్ మీడియా సభ్యులు, ఆరు మండలాలు, గిద్దలూరు నగర పంచాయతీల మండల కన్వీనర్‌లు, జెసిఎస్ ఇంచార్జిలు, సోషల్ మీడియా సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కనీసం పూర్తి జీతాలు కూడా ఇవ్వటం లేదు

### షిఫ్ట్ డ్యూటీలు లేవు, ఎంతమందికి చెప్పిన పట్టించుకున్న నాధుడు లేడు – రిమ్స్‌లో పనిచేస్తున్న 'ఆయాల' ఆవేదన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 64వ రోజు జన చైతన్య యాత్ర 24వ డివిజన్ ఏకలవ్య నగర్‌లో జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా ఒంగోలు రిమ్స్ ఆస్పత్రిలో 'ఆయాల'గా పనిచేస్తున్న మాకు కనీసం పూర్తి జీతాలు ఇవ్వటం లేదని, 16వేల కు గాను 11వేలు ఇస్తున్నారని, అలానే షిఫ్ట్ డ్యూటీలు కూడా పాటించడం లేదని, పర్మినెంట్ చేస్తామని కూడా చెప్పారని ఇప్పటివరకు మమ్మల్ని పట్టించుకున్న నాథుడు లేడని, మా సమస్యలు జగన్మోహన్ రెడ్డి తీరుస్తాడని ఓటేసి మోసపోయామని, ఈసారి తప్పకుండా జనసేన పార్టీకి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ తప్పకుండా మీ సమస్యలను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏర్పాటు కాబోయే ప్రభుత్వంలో తప్పకుండా నెరవేరుస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు పోకల హనుమంతు రావు, ఆకుపాటి ఉష, వీర మహిళ మాదాసు సాయి నాయుడు, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, జనసేన నాయకులు ముత్యాల అరవింద్ బాబు, బ్రాయెడ్డి వేణు,చెన్ను నరేష్, యాదల సుధీర్, ఉంగరాల వాసు, నవీన్ పవర్, అవినాష్ పర్చూరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2కు ప్రభుత్వమే ఉచిత కోచింగ్ ఇవ్వాలి

### – స్పందనలో డివైఎఫ్ఐ వినతి –

ఒంగోలు, మేజర్‌న్యూస్ : డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్రమంలో పకాశం జిల్లాలో గ్రూప్ -2 ప్రభుత్వమే ఉచిత కోచింగ్‌తో పాటు హాస్టల్ వసతి కూడా ఏర్పాటు చేయాలని డిప్యూటీ కలెక్టర్‌కి అర్జీ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కె బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రూప్ -2 మొత్తం పోస్టులు 5 వేలకు పైగా కాళీలు ఉంటే కేవలం 897 పోస్టులు మాత్రమే విడుదల చేసిందన్నారు. గ్రూప్ -2 సంఖ్యను పెంచాలన్నారు,వయోపరిమితిని పెంచాలి ప్రభుత్వ నిర్వహించే స్టడిసర్కిల్స్ ద్వారా ఫ్రి కోచింగ్ సెంటర్ తో పాటు ఉచితంగానే హాస్టల్ వసతి కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు విజయ్,ప్రేమ కుమార్, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## డిఎస్పీగా పదోన్నతి పొందిన వెంకటేశ్వరావుకు సాగర్ అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : డిఎస్పీగా పదోన్నతికి పొందిన వెంకటేశ్వరావును హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. రెండు దశాబ్దాలకు పైగా హెల్ప్ స్వచ్ఛంద సంస్థ బాల్య వివాహాల నిర్మూలన బాల కార్మిక నిర్మల బాలలు మహి ళలు అక్రమ రవాణా నిర్మూ లన బాలల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టే కార్యక్రమాల్లో నిరంతరం చట్ట ప్రకారం తన వంతు సహాయ సహకారాలు అందించారని గుర్తు చేసుకున్నారు.

## నేడు కనపర్తిలో ఉచిత వైద్య శిబిరం

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనపర్తి గ్రామంలోని శివాలయం వద్ద ఈనెల 19న జాతీయ అవార్డు గ్రహీత, సామాజిక సేవా కార్యకర్త గ్రామరత్న కోమట్ల త్రినాధ రెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కోమట్ల త్రినాధ రెడ్డి తెలియజేశారు. గుండె కంటి కిడ్నీ సంబంధిత వ్యాధులకు, చిన్న పిల్లల వైద్య సేవలు ఎముకలు కీళ్లు నరములు షుగర్ బీపీ సంబంధిత వైద్య సేవలు అందించటం జరుగుతుందన్నారు. పరిసర గ్రామాల ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీల్లో పదోన్నతులకు చొరవ చూపండి

### – ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారులు చంద్రశేఖర్‌రెడ్డికి వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీల్లో పదోన్నతులకు చొరవ చూపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారులు యన్.చంద్రశేఖర్‌రెడ్డికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియే షన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.పద్మ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన కార్యాలయంలో కలిసి ఉద్యోగులు వినతి అందజేశారు. ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ స్కూల్స్, కళాశాలల్లో ఎన్నో సంవత్సరాలుగా పదోన్నతుల కోసం గ్రేడ్-2 ప్రిన్సిపల్, జూనియర్ లెక్చరర్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్, ట్రైండ్ గ్రాడ్యుయేట్ టీచర్స్, కేర్ టేకర్స్, ఎన్నో సంవత్సరాలుగా పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. వీరి పూర్తి వివరాలు డిపార్ట్మెంట్ ఉన్నతాధికారుల వద్ద ఫైల్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, కళాశాల్లో పదోన్నతులకు చొరవ చూపాలని కోరారు. చంద్రశేఖర్‌రెడ్డిని కలిసి వారిలో రెసిడెన్షియల్ టీచర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు పి.సూర్యతేజ, కె.గణేష్‌బాబు, యస్‌కె. రహతున్నీస, కె.మాధురి తదితరులు ఉన్నారు.

## 'ఆరోగ్యశ్రీ' పరిమితి రూ.25 లక్షలకు పెంపు

**మొదటి పేజీ తరువాయి** ఉన్నాయన్నారు. ఈ పథకం క్రింద ఉచిత వైద్యంతోపాటు, ఆసుపత్రిలో ఉన్నందున ఉపాధి కోల్పోయినందున ఇంటికి వచ్చిన తరువాత 'ఆరోగ్య ఆసరా' క్రింద నెలకు 5 వేల రూపాయల నగదును కూడా ఇస్తున్నారన్నారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అనవసరంగా డబ్బును వృథా చేసుకోకుండా ప్రభుత్వం అందించే ఉచిత వైద్యాన్ని ఉపయోగించు కోవాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో ఒంగోలు జి.జి.హెచ్., ఎం.సి. హెచ్. తోపాటు ఒక జిల్లా ఆసుపత్రి, 2 ఏరియా ఆసుపత్రులు, 8 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను ఆరోగ్యశ్రీ ప్రభుత్వ నెట్వర్క్ ఆసుపత్రులుగా ఉన్నాయన్నారు. 64 ఆరోగ్యశ్రీ నెట్వర్క్ పి. హెచ్.సి.లు, 38 ఆరోగ్యశ్రీ కార్పొరేట్ నెట్వర్క్ ఆసుపత్రులు, 12 ఈ. హెచ్.ఎస్ దంత వైద్యశాలలు ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు ఈ పథకం క్రింద మన జిల్లాలో 2019 నుండి ఇప్పటి వరకు రూ.469.40 కోట్ల వ్యయంతో 1,89,096 ఆపరేషన్లు చేశారన్నారు. ఆరోగ్య ఆసరా క్రింద 95,331 మంది లబ్ధిదారులకు 57.70 కోట్లు అందించినట్లు కలెక్టర్ తెలిపారు. జనవరి ఒకటవ తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ -2 ప్రారంభమవుతుందని కలెక్టర్ చెప్పారు. ఇందులో భాగంగా స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రతి గ్రామానికి వెళ్లి వైద్యపరీక్షలు చేసి అవసరమైన మందులు ఇస్తారన్నారు. అవసరమైన వారిని మెరుగైన వైద్యసేవల కొరకు ప్రభుత్వ నెట్‌వర్కును ఆసుపత్రులకు సిఫారస్ చేస్తారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ప్రతి ఆరు నెలలకు ఒకసారి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మహిళా పోలీసులు ఇంటింటికీ వెళ్లి దిశ యాప్‌ను డౌన్లోడ్ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ యాప్ వల్ల ఉపయోగం, ఎలా వాడాలి అనే విషయాలను వారికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఓ రాజ్యలక్ష్మి, డి.సి హెచ్.ఎస్ ఎస్.ఎన్.మూర్తి, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ హేమంత్, జి.జి. హెచ్. సూపరింటెండెంట్ భగవాన్ నాయక్, సి.ఎస్.ఆర్. ఎం.ఓ. తిరుమలరావు, సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విదేశీ పర్యాటకుల ఆకర్షణకు ప్రభుత్వ చర్యలేవి?

**మొదటి పేజీ తరువాయి** అభిప్రాయాలను తీసుకుంటుందని, సందర్శకుల రాకను పెంచుటకు పర్యాటక మంత్రిత్వ శాఖ 'నమ్మశక్యం కాని ఇండియా - 2023 ఇండియాని సందర్శించండి' ప్రకటించిందని తెలిపారు. 2019 మొదటి ఆరు నెలలలో 52,96,025 మంది విదేశీ పర్యాటకులు భారత దేశాన్ని సందర్శించగా, 2023 మొదటి ఆరు నెలలలో 43,80,239 మంది మాత్రమే సందర్శించారని, పర్యాటకుల రాక బాగా తగ్గడంతో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ 2023లో ఫితుర్, మాడ్రిడ్, స్పెయిన్, బెర్లిన్, దుబాయి, ఫ్రాంక్ ఫర్డ్, రష్యా, పారిస్, సింగపూరు, జపాన్, లండన్, అరేబియన్ తదితర మార్కెట్లలో జరిగిన అంతర్జాతీయ ప్రయాణ ఉత్సవాలలో పాల్గొని సంపూర్ణ గమ్యాన్ని చేరుటకు పర్యాటక మార్కెట్ల పెంపునకు పర్యాటక ఉత్పత్తులు, ప్రదేశాలు పెంపుదలకు చర్యలు చేపట్టిందని కేంద్రమంత్రి తెలియజేశారు.

## పేదలకు 'ఆరోగ్యశ్రీ' వైద్యసేవలు జగన్నాటకమే

**మొదటి పేజీ తరువాయి** అమలు చేశామని, మరి జగన్ రెడ్డి చేసిందేంటని, ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చింది నిజం కాదా ఆరోపించారు. ప్రభుత్వాసుపత్రులను నరకకూపాలుగా తయారు చేయడం వాస్తవం కాదా అని, ఇకనైనా జగన్ రెడ్డి బూటకపు మాటలు కట్టిపెట్టాలని హితవు పలికారు. ముఖ్యమంత్రికి పేద ప్రజల ప్రాణాలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలని, ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికే స్పందన కార్యక్రమం



రేపల్లె, మేజర్‌న్యూస్: సామాన్య ప్రజలు సమస్యలతో సతమతమవుతూ ఇబ్బందులు గురికాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్పందన కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతు ందని రెవెన్యూ డివిజనల్ అధికారిణ్ణి బి.ఎస్ హెలి షారోన్ అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధిలోని బాధితుల వద్ద నుంచి వినతులను స్వీకరించారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మొత్తం ఎనిమిది వినతి పత్రాలు అందజేశారని వాటిని ఆయా శాఖల అధికారులకు అందజేస్తామని తెలిపారు. అంగన్వాడి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అంగన్వాడి కార్యకర్తలు వినతి పత్రాన్ని అందజేశారని తెలిపారు.నగరం మండలం కొలగాని వారి పాలెం గ్రామమునకు సంబంధించి స్మశాన వాటిక నందు ల్యాండ్ గ్రాబింగ్ గురించి ఒక అర్జీ,చెరుకపల్లి మండలం ఆరేపల్లి గ్రామం నందు 2012- 2016 సంవత్సర కాలమందు విధులు నిర్వహించిన వీఆర్వో కి ఏరియర్స్ గురించి ఒక అర్జీ,వేమూరు మండలం వరాహపుర గ్రామము నకు సంబంధించి జీరో వడ్డీ రుణాలకు సంబంధించి ఒక అర్జీ రేపల్లె మున్సిపాలిటీ నందు 5 వ వార్డు ఎలక్ట్రిక్ పోల్స్ గురించి ఒక అర్జీ రేపల్లె మండలం మోర్లవారి పాలెం గ్రామం నుండి నేతాజీ నగర్ వరకు ఉన్న రహదారి ఆక్రమణలు తొలగించమని ఒక అర్జీ,కొల్లూరు మండలం అనంతవరం గ్రామమునకు సంబంధించి డొంక ఆక్రమణలు తొలగించమని కోరుతూ అర్జీ, రేపల్లె మున్సిపాలిటీకి చెందిన తడిచిన ధాన్యం కొనుగోలు చేయమని, లోక యుక్త కేసులు పరిశీలించాలని కోరుతూ ఒక వినతి పత్రాన్ని అందజేశారని వాటిని ఆయా శాఖలకు పంపించి వెం టనే పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకుం టామని ఆర్డీవో తెలిపారు.

## స్కంద షష్టి పూజలో వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సుబ్రహ్మణ్యేశ్వర షష్టి సంద ర్భంగా 2వ వార్డు రామకృష్ణాపురం పుట్ట బజార్ నం దుగల శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆలయ కమిటీ వారికి స్వామి వారి కళ్యణ మహోత్సవానికి 15 వేల రూపయలు విరాళంగ ఇచ్చారు, అనంతరం అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు.

## పల్లికోన బ్యాంక్ లో గుప్పుమన్న అవకతవకలు




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలంలోని పల్లెకోన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ లో గత కొన్ని రోజులుగా పలు అవకతవకలు జరిగినట్లు ఆ బ్యాంకు ఖాతాదారులు పలువురు ఆరోపిస్తున్నారు.బ్యాంక్ లో పనిచేసిన బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్,క్యాషియర్ల ప్రమే యంతో అనేక అవకతవకలు జరిగినట్లు గ్రామంలోని పలువురు ఖాతాదారులు గత రెండు రోజుల నుంచి తెలియపరుస్తున్నారు.ఈ విషయమై బ్యాంక్ కార్యాల యంలో సంబంధిత ఉన్నతాధికారులు విచారణ జరుపు తున్నట్లు తెలియ వచ్చింది.ఈ విషయాన్ని బ్యాంక్ సిబ్బం ది గోప్యంగా ఉంచినట్లు ఆ బ్యాంక్ ఖాతాదారులే తెలి పారు.బ్యాంక్ లో జరిగిన అవకతవకల విషయం రెండు రోజుల్లో పాఠకులకు వివరంగా తెలియనున్నది.ఈ విషయంపై ప్రస్తుత బ్రాంచ్ మేనేజర్ సురేష్ బాబును వివరణ కోరగా ఈ విషయాలు మా పరిధిలో లేవు,మీరు రీజనల్ అధికారులతో సంప్రదించాలని తెలిపారు.

## అంగన్వాడీ సమస్యల పరిష్కారం లో జగన్ విఫలం



రేపల్లె, మేజర్‌న్యూస్: అంగన్వాడీలు చేస్తున్న శ్రమకు తగి న వేతనాలు పెంచాలని అడిగితే అణచివేతలకు పాల్ప డటం ఏమిటని ఏపీ అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్ యూ నియన్ జిల్లా ప్రధానకార్యదర్శి పి.రేఖఎలిజిబేత్ ప్రభు త్వాన్ని నిలదీశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న అంగన్వాడీల దీక్షలు సోమవారం ఏడవ రోజు కొనసాగాయి. ఈ మేరకు అంగన్వాడీలు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి ఆర్డీవో హేల షారోన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేఖ ఎలిజబెత్ మాట్లాడుతూ ఒక ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళలపై ఉక్కుపాదం మోపుతున్నారని ఆరోపించారు. అంగ న్వాడీ ల సమస్యలు పరిష్కారించక పోతే ఇంటిదోవ పట్టి స్తా మని హెచ్చరించారు. ప్రభుత్వం అంగన్వాడీల సమ స్య లు పరిషరించకుండా, జటిలం చేసేవిదంగా సెంటర్ల తా ళాలు పగలు కోరుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్,సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి సిహెచ్. మజుందార్‌లు మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడి మహి ళలు చేస్తున్నా పోరాటంలో సీఐటీయూ మీకు అని విధా లుగా అండదండలుగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంగన్వాడిలు వేతనం పెంచకపోతే సమ్మె విరమిం చేది లేదు బెదిరింపులకు భయపడేదిలేదు అని హెచ్చరించారు.

## తుపాను బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పెద్దింటమ్మ తల్లి గుడి ప్రాంగణంలో నెస్లే ,జె.సి.ఐ ఇండియా ఆధ్వర్యంలో నిత్యా వసర సరుకుల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహిం చారు. ఇటీవల కాలంలో మిచాంగ్ తుపాను కారణంగా వర్షపు నీరు ఇళ్లలోకి వచ్చి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. కర్లపాలెం ,పిట్టలవానిపాలెం మండలాలకి చెందిన 550 కుటుంబాలకు 1500 రూపాయిలు విలువ గల సరుకుల కిట్ లను అందజేశారు.. ఈ కార్యక్రమంను నెస్లే , జె.సి.ఐ ఇండియా సి.ఎస్.ఆర్ (కార్పొరేట్ సమాజిక బాధ్యత ) కనెక్ట్ ప్రాజెక్ట్ లో భాగంగా అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఆహర భద్రతాధికారి ప్రభాకరరావు పాల్గొని బాధిత కుటుంబాలకు మొదటి నిత్యావసర సరుకులు కిట్ పంపిణీ చేశారు.దేశవ్యాప్తంగా పేదలకు సహాయ కార్యక్రమాలు చేయడం, విపత్తుల సమయాలలో కలిగే అవసరాలను తీర్చడానికి ఇలాంటి కార్యక్రము నెస్లే వారు విరివిగా చేస్తున్నారని తెలిపారు.చివరిగా లబ్ధి పొందిన కుటుంబాలన్నీ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జె సి ఐ జోన్ వైస్ ప్రెసిడెంట్ నూరి ,నెస్లే ఇండియా కార్పొరేట్ అఫైర్స్ మేనేజర్ వసీం అహమ్మద్, డిప్యూటీ తసీల్దార్ సలీమా ,మహమ్మద్ మోహిద్దీన్ బేగ్ ,గౌస్ బాష ,శోభన్ బాబు ,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,నాగేశ్వరరావు ,ఇనకొల్లు పోలీసు రావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి పెద్దదిక్కును కోల్పోయాం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీ పరిధిలోని అద్దేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు,తోకల దాసు అకాల మృతితో పార్టీ పెద్దదిక్కును కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే ముమ్మమ్మనేని వెంకటసుబ్బయ్య, రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబాలు అన్నారు.అద్దేపల్లి గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, క్రియాశీలక కార్యకర్తగా పనిచేసి తెలుగుదేశం పార్టీ విజయానికి అనేక సందర్భాల్లో విశేష కృషి చేసిన తోకల దాసు, సోమవారం ఉదయం గుండెపోటుతో మరణిం చారు.ఈ సందర్భంగా విషయం తెలుసుకుని రేపల్లె మాజీ శాసనసభ్యులు ముమ్మనేని వెంకటసుబ్బయ్య,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబాలు అద్దేపల్లిలోని దాసు స్వగృహానికి వచ్చి,ఆయన పార్థివ దేహం ను సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసు కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీ రితోపాటు తెలుగుదేశం నాయకులు,మండల పరిషత్ మాజీ ఉపా ధ్యక్షులు యడ్ల జయశీలరావు,ఎస్సీ సెల్ నాయకులు కం భం సుధీర్,సువ్వా బాబూరావు,పెరికల అజయ్, నారా య ణస్వామి,కనపర్తి నాంచారయ్య,పప్పల అహరోను,దాసరి కిరణ్ బాబు,బడుగు సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో సంఘస్తులు, తెలు గుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం నుండి వెనుతిరిగిన అధికారులు



భట్టిప్రోలు,మేజర్న్యూస్: భట్టిప్రోలు మం డలం ఐలవరం గ్రామంలో అంగ న్వాడి కేంద్రం అధికారులు తాళాలు పగలగొట్టి ఓపెన్ చేసేందుకు ప్రయ త్నించి వెనుతి రిగిన రెవెన్యూ అధికా రులు. ఐలవ రంలోని అంగన్వాడీ కేం ద్రం తాళాలు పగులగొట్టి స్వాధీనం చేసుకునేందుకు సోమవారం రెవెన్యూ అధికారులు ఉపక్రమించగా వారికి చేదు అనుభవం ఎదురయింది. గ్రామ స్తులు స్వచ్ఛంగా వచ్చి తాళాలు పగల గొడుతున్న రెవి న్యూ అధికారులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగ న్వాడీలు వేతనాలు చాలక,పలు ఇబ్బం దులు పడుతూ ధర్నాలు చేస్తుంటే, వారు లేకుండా వచ్చి మీరు తాళాలు పగలగొడితే ఎలాగంటూ పిల్లల తల్లిదండ్రులు అధికారులపై ఎదురు తిరిగారు.దీంతో చేసేది ఏమీ లేక అధికారులు వెనుతిరగక తప్పలేదు. వచ్చిన వారిలో వీఆర్వో రత్నాకర్, కార్య దర్శి శ్రీనివాసరావు,వెల్ఫేర్ అసిస్టెంట్ భువన,మహిళా పోలీస్ మాధురి, పలు వురు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ఉరి తాళ్లతో అంగన్వాడీల వినూత్న నిరసన



రేపల్లె, మేజర్‌న్యూస్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేస్తున్న దీక్షలు సోమవారం ఏడవ రోజుకు చేరాయి. దీక్షా శిబిరంలో అంగన్వాడీలు ప్రభుత్వం అనుస రిస్తున్న నిరంకుశ వైఖరి నశించాలంటూ ఉరి తాళ్లతో వినూ త్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను పరిష్కరిం చాల్సిన ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించటం సిగ్గుచేటన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలను అధికారులతో బెదిరింపులకు పాల్పడటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అధికార అహంకారాన్ని అంగన్వాడీలు ఆదిపరాశక్తులై అంతమొదించాలని పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కోసం చర్చలు జరపకుండా సమ్మెను విచ్చిన్నం చేయడానికి పన్నుతున్న కుట్రలను అంగన్వాడీలు తిప్పికొట్టాలని బాలాజీ కోరారు. అంగన్వాడీ కేంద్రాలను స్వాదీన పర్చుకోవాలని ఏలాంటి ఆదేశాలను ప్రభుత్వం జారీ చేయలేదని అంటున్న అధికార పార్టీ మంత్రులు కేంద్రాల తాళాలు పగలగొడు తుంటే ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ హామీలను, సుప్రీం కోర్టు ఆదేశాలను సత్వరం అమలు చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ జి. నాగమల్లేశ్వరమ్మ, కనకదుర్గ, అనూష, తులసి, జి. లక్ష్మీ, పర్వీన్, విజయలక్ష్మి, రత్నకుమారి, రత్తమ్మ, నాంచారమ్మ, కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన వైసిపి జడ్పిటిసి



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె నియోజక వర్గంలో మోపిదేవి వెంకటరమణారా వుకు ఇన్చార్జి పదవి కేటాయిం చకపోవ డంతో నిజాంపట్నం మండల జిల్లా పరిషత్ సభ్యులు నర్రా సుబ్బయ్య సోమ వారం స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఎమ్మెల్యే అనగాని పార్టీ కండువాగప్పి తెలుగు దేశం పార్టీలోకి ఆహ్వానించారు.

## జోరుగా కోడిపందాలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాం పట్నం మండ లం లోని కోడి పందాలు జోరుగా నిర్వహిస్తున్నారు. పోలీ సులకు తెలిసిన తెలియనట్లు వ్యవహరి స్తున్నారని ఆ యా గ్రామ ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు మండ లం లోని నిజాంపట్నం, అడవుల దీవి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆయా గ్రామాలలో పందెం రాయుళ్లు గుట్టు చప్పుడు కాకుండా కోడిపందాలు నిర్వహిస్తూ పై పం దాలు కాశి వేలకు వేలు చేతులు మారుతూ పెద్ద మొత్తంలోనే డబ్బులు పోగొట్టుకుంటున్నారు. ఇంత జరుగు తున్న పోలీసులు మాత్రం పట్టి పట్టనట్లు వ్యవ హరిస్తున్నారని గ్రామాలలోని మహిళలు ఆవేదన వ్య క్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కోడి పం దా లు అరికట్టాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## భార్యను కత్తితో నరికి చంపిన భర్త



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వెస్ట్ పోతల చెంచయ్య కాలనీలో సోమవారం అనుమానంతో భార్యను కత్తితో నరికి చంపిన సంఘటన సంచలనం కలిగించింది. పోలీసులు తెలిపిన ప్రకారము పెదగంజాంకు చెందిన పామంచి బాబు పది సంవత్సరాల క్రితం కావలి మండలం చెన్నాయి పాలెం పెద్ద పట్టపు పాలానికి చెందిన సంతోషమ్మను వివాహం చేర్చుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. గత ఎనిమిది నెలల నుండి పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలతోపాటు, భార్యపై అనుమానం కలగటంతో సోమవారం ఉదయం 10 గంటల సమయంలో పామంచి బాబు తన భార్య సంతోషమ్మ(30)ను కత్తితో మెడ మీద తల మీద నరకటంతో తీవ్ర రక్తస్రావం కావటంతో సంతోషమ్మ సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న సింగరాయకొండ సర్కిల్ సీఐ దాచేపల్లి రంగనాథ్, స్థానిక ఎస్సై ఖాదర్ బాషా సంఘటనా స్థలము చేరుకుని హత్యకు గురైన ప్రాంతాన్ని పరిశీలించి స్థానికులు అని అడిగి వివరాలను సేకరించినట్టు పోలీసులు తెలిపారు. హత్య చేసిన పామంచి బాబు పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ఎస్సై ఖాదర్ బాషా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వన విహారిలో చిత్రలేఖనం పోటీలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దిగువమెట్ట నల్లమల అటవీ ప్రాంతంలోని వనవిహారిలో అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వై.వి.నరసింహారావు ఆధ్వర్యంలో రేంజ్ ఆఫీసర్ జీవన్ కుమార్, డిఆర్వో వంశీకృష్ణ పర్యవేక్షణలో ప్రజలకు ఓపన్ ఆర్ట్ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో 30 మందికి పైగా చిత్రకా రులు పాల్గొని ప్రకృతిలో సంచరించే వన్యప్రాణుల చిత్రాలను గీశారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రకృతి రమణీయతను, నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను గుర్తుకొచ్చే విధంగా చిత్రకారులు బొమ్మలు గీశారని అన్నారు. అలానే ప్లాస్టిక్ ఫ్లెక్సీలను అరికడుతూ క్లాత్ బ్యానర్‌పై చిత్రకారులు బొమ్మల గీశారని అన్నారు. ప్రకృతి వన్యప్రాణులను ఉద్దేశించి బొమ్మలు గీసేందుకు ప్రకాశం జిల్లా నుంచే కాకుండా గుంటూరు, పల్నాడు, నంద్యాల జిల్లాల ప్రాంతాల నుం చి కూడా పలువురు చిత్రకారులు వచ్చి పాల్గొనట్లుగా అటవీశాఖ అధికారులు తెలిపారు. పోటీలలో ప్రతిభ కనబరుస్తూ చక్కటి చిత్రాలు గీసిన వారికి అటవీశాఖ అధికారులు శాలువా, మెడల్‌తో పాటు ప్రశంసపత్రంతో సత్కరించారు.

## రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి తమ్మినేని సుజాతకు సత్కారం



కనిగిరి, మేజర్‌న్యూస్: వైయస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ పార్టీ మహిళా అధ్యక్షురాలు, కనిగిరి ఏడవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ తమ్మినేని సుజాత రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా ఇటీవల నియమితుల య్యారు. సోమవారం మున్సిపాలిటీ చైర్మన్ ఛాంబర్‌లో తమ్మినేని సుజాతను పూలమాలతో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ బలోపేతానికి ఆమె చేసిన సేవలకు ప్రతిఫలంగానే పదవి దక్కిందన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి ఎప్పుడు అధిక ప్రాధాన్యత ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, కౌన్సిలర్ దేవకి సత్యవతి, వైసీపీ నాయకులు దాసరి మురళి కృష్ణ, ఖాజా, బొట్టు శ్రీనివాసులు, డాక్టర్ నాయాబ్ రసూల్, మన్సూర్, నాగూర్ భీ, భారతి తదితరులు పాల్గొన్నారు.

# 20న నారా లోకేష్ యువగళం ముగింపు సభ జయప్రదం చేయండి



ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం జాతీయ ప్రధానకార్యదర్శి, యువనేత నారాలోకేష్ యువగళం ముగింపు సభను మండలం టిడిపి శ్రేణులు భారీగా పాల్గొని విజయవంతం చేయా లని మండల తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల టిడిపి సీనియర్ నాయకులు యన్.సి.మాల కొండయ్య, చెర్లోపల్లె సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక అరాచక పాలనను ప్రజలకు వివరిస్తూ వైసీపీ అంతం లక్ష్యంగా అదేవిధంగా క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు తెలుగుదేశం యువనేత నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3200 కిలోమీటర్లు యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్ర విజయ వంతంగా జరిగి ఈ నెల 20వ తేదీ విశాఖపట్టణం విజయనగరం మధ్య పోలేపల్లి గ్రామంవద్ద జరుగు యువగళం నవశకం ముగింపు సభకు మండలం నుండి తెలుగుదేశం ప్రజాప్రతిని ధులు, నాయకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఒంగోలు నుండి ప్రత్యేకరైళ్లు ఏర్పాటు చేసినట్లు భారీగా తరలివచ్చి చరిత్రలో నిలిచిపోయే విధంగా సభ నిర్వహించి రాష్ట్రంలో వైసీపీ సైకోదోపిడీ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడానికి నాంది పలుకుతూ యువగళం ముగింపుసభ నిర్వహిస్తున్నట్లు కావున మండలం నుండి తెలుగుదేశం శ్రేణులు భారీగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మన్నే పల్లి శ్రీనివాసులు, యన్.సీ.మాల కొండయ్య, కామన బోయిన వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆగ్రహావేశాలను అసెంబ్లీ ముట్టడి వరకు తేవద్దు



మార్కాపురం, మేజర్‌న్యూస్: అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా గత వారం రోజులుగా ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం అమానుషమని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ విమర్శించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్యక్రమం సోమవారానికి ఏడో రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా అంగన్వాడీలు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవీంద్రనాథ్ మాట్లాడుతూ తమ అధికారంలోకి వస్తే అంగన్వాడి సమస్యలను పరిష్కరించడంతోపాటు మంచి వేతనాలను అందిస్తామని పదేపదే వాగ్దానం చేసిన జగన్ అధికార అనంతరం ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కరించకపోగా మరోవైపు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి న్యాయ సమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిచో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, దయచేసి అసెంబ్లీ ముట్టడి చేసే కార్యక్రమానికి పరిస్థితులు తీసుకురావద్దని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో అంగన్వాడీలు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు టి.రేణుకా దేవి ప్రధాన కార్యదర్శి సి.వెంకటరత్నం, నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్కె కాశిం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పి. కల్పన, ఏ.ఆవులయ్య, పి.రూబెన్, భాగ్యం, మల్లేశ్వరి, వై.సుబ్బమ్మ, లక్ష్మి, రమా, ప్రభావతి, సుభాషిణి, రాజ్ కుమారి పాల్గొన్నారు.

## భగవద్గీత కంఠస్థ పోటీల విజేతలకు బహుమతులు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందరి చేత నిత్యం పటిం చబడేటువంటి భగవద్గీతలోని శ్లోకాలను వాటి భావాలను తెలియజేసే భగవద్గీత కంఠస్థ పోటీలను సోమవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి తేలుకుట్ల మల్లారెడ్డి ఎర్రగొండపాలెం చెందిన అమరేశ్వర ప్రసాదులు జడ్జిలుగా వ్యవహరించారు. భగవద్గీతలోని తొమ్మిదవ అధ్యాయంలోని మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కంఠస్థ పోటీల్లో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు పొందిన ప్రథమ శ్రేణిలో బాలికలు రామసముద్రం గ్రామానికి చెందిన తమటం శ్రీవిద్య, ఆవుల అశ్వినిలు కాగా కంకణాలపల్లికి చెందిన మూరబోయిన గురు ప్రసన్న ద్వితీయ శ్రేణిలో రామసముద్రందేసిరెడ్డి శైలజ తమ్మినేని లక్ష్మి తేజస్విని తృతీయ శ్రేణిలో రామ సంవత్సరానికి చెందిన డి.స్నేహలత రెడ్డి త్రిపురాంతకం చెందిన సిహెచ్ తనుష్క కొర్రపోలు ప్రత్యూష లువిజేతలుగా ఎంపికయ్యారు. బాలికలకు బహుమతులు అందజేసిన వారు త్రిపురాంతకం ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు చీతరాల హనుమంతరావు వాసవి క్లబ్ ప్రతి ప్రతినిధి గుడిపాటి మధు రాధా కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయులు ఏ.శ్రీనివాసరావు, సోమశేఖర్, టి.గురునాథం, తదితరులు విద్యార్థులకు అందజేశారు. ఈ బహుమతులను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జి.మధు, డి.పవన్, సోమశేఖర్‌లు దాతలు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులకు విశ్వహిందూ పరిషత్తు సభ్యులు గురుస్వామి రమణారెడ్డి గురునాథం ధన్యవాదాలు తెలియజేశారు.

## కనిగిరి నియోజకవర్గ వైసీపీయూత్ సెక్రటరీగా నాగేంద్ర

- ఎమ్మెల్యే బుర్రాను సన్మానించిన నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజుపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ దనెంకుల నాగేంద్ర కనిగిరి నియోజకవర్గ వైసిపి యూత్ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈసందర్భంగా తనను గుర్తించి తనకు యూత్ కార్యదర్శిగా నియామకానికి కృషి చేసిన కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం కనిగిరి వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బుర్రాను యూత్ కార్యదర్శిగా నియమితులైన నాగేంద్ర మండల నాయకులతో కలిసి పూలమాలలు దుశ్శాలువాలతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీ గెలుపు లక్ష్యంగా పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని ఈ సందర్భంగా తనకు పదవి రావడానికి సహకరించిన మండల ప్రజాప్ర తినిధులకు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రాను కలిసిన వారిలో నాగేంద్ర వెంట మండల వైసీపీ అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జిల్లా సర్పంచుల సంఘం కార్యదర్శి బొట్లాచిరంజీవి, కాకు నాగేష్, పలువురు నాయకులు ఉన్నారు.

## ప్రజా వ్యతిరేక చట్టమునకు నిరసనగా న్యాయవాదులు ర్యాలీ



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు ఒక క్రొత్త చట్టము ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు 27/22 రద్దు చెయ్యాలని సోమవారం న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసన వెంకట గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన ప్రజా వ్యతిరేక చట్టము ల్యాండ్ టైటిలింగ్ యాక్టును వెంటనే రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. సదరు చట్టమునకు సంబంధించిన విషయాలు న్యాయ నిపుణులతో సంప్రదించకుండా ప్రజాభిప్రాయము తీసుకోకుండా రహస్యముగా అమలు చేయటాన్ని తప్పు పట్టారు.ప్రజల స్థిరాస్తుల విషయములో తగాదాలు ఏర్పడి నప్పుడు తగాదాలు పరిష్కరించు అధికారము సివిల్ కోర్టుల పరిధి నుంచి తప్పించి ప్రభుత్వముచే ఏర్పాటు కానున్న జిల్లా స్థాయి ట్రిబ్యునల్కు అధికారములు బదలీ చేయడం ఏమిటని ప్రశ్నించారు.ట్రిబ్యునల్ ఉత్తర్వులపై సివిల్ కోర్టు పరిధిని తప్పించి నేరుగా హైకోర్టుకు అప్పీలు అధికారాలు ఇవ్వటం వ్యయ ప్రయాసలతో కూడుకున్నది చెప్పారు. ట్రిబ్యునల్ చైర్మన్ గా రెవెన్యూ అధికారిని నియమించే అవకాశము ఉందన్నారు. సదరు తగాదాలు పరిష్కరించుకొనుటకు ప్రస్తుతము అమలులోవున్న చట్టములతో సంబంధము లేకుండా సహజ న్యాయ సూత్రాల ఆధారముగా తీర్పులు ఇవ్వడము జరుగుతుంది చెప్పారు సదరు సహజ న్యాయ సూత్రములను పరిగణలోనికి తీసుకురావడానికి ఏలాంటి న్యాయ చట్టములను రూపొందించి ఉండలేదు. సదరు తీర్పులు రెవెన్యూ అధికారుల విచక్షణమీద ఆధారపడే అవకాశము ఉన్నది. సదరు చట్టము తేవడానికి ముఖ్య ఉద్దేశము ప్రజల స్థిరాస్థి హక్కులను న్యాయ వ్యవస్థ పరిధి నుండి తొలగించి రాజకీయ కబంధ హస్తములలోనికి తీసుకోవటానికి అవకాశము ఉందన్నారు. రాజకీయ ఒత్తిడుల కారణముగా సామాన్య మానవునికి న్యాయము అందకపోగా అన్యాయము జరిగే అవకాశము ఎక్కువగా ఉందన్నారు. అంతేకాక సామాన్య మానవునికి న్యాయ ము అందుబాటులో ఉండదు. మరియు అతడు అనేక వ్యయ ప్రయాసాలకు లోనై దూర ప్రాంతాలకు తిరుగుతూ అనేక కష్టనష్టములకు గురిఅయ్యే అవకాశము ఉందని తెలిపారు. ప్రజానీకము, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, రైతు సంఘాలు, అందరూ తమ రాజ్యాంగ పరమైన హక్కులను కాపాడుకొనుటకు క్రొత్త చట్టమును రద్దు చేసేంత వరకు పోరాడాలని పిలుపు నిచ్చారు.



## తెదేపాలో చేరిన 10 కుటుంబాలు

కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పట్టణంలోని 6వ వార్డు కోటకట్ట ప్రాంతానికి చెందిన 10 కుటుంబాల వారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి టిడిపిలో చేరారు. ఐటిడిపి నియోజవకర్గం కో ఆర్డినేటర్ మున్నా సభాధ్యక్షతన జరిగిన 6వార్డులో చేరికల కార్యక్రమంలో పఠాన్ షౌకత్ (హల్లో), పఠాన్ మస్తాన్, పఠాన్ రసూల్, షేక్ ముస్తఫా, షేక్ కరీముల్లా, షేక్ హుస్సేన్ బాషా, షేక్ రియాజ్, షేక్ రసూల్, షేక్ హనీఫ్, ఉమ్మడిశెట్టి రమేష్ లు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరారు.వారికి



నాగేశ్వరరావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తామంతా మొదటినుంచి మహీధర్ రెడ్డి గెలుపు కోసం, వైకాపా,కాంగ్రెస్‌కోసం కృషి చేశామని తమకు అసలు గుర్తింపే ఇవ్వడం లేదని కొత్తగా పార్టీలో చేరిన వారు తెలిపారు. రాత్రి పగలనకా వైసిపి విజయం కోసం కష్టపడ్డామని, ఈ ప్రభుత్వంలో చిన్న ఉద్యోగం కోసం కూడా లంచాలు ఇవ్వాల్సిన దుస్థితి ఉందన్నారు. ముఖ్యంగా ఈ ప్రభుత్వం వచ్చాక, స్థానిక నాయకుల వైఖరి పూర్తిగా మారిపోయిందని, ఏ పని కోసం వెళ్లిన నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని తెలిపారు. అందుకే వైసీపీకి గుడ్ బై చెప్పామన్నారు.

6వ వార్డులో వైసీపీ నేతలు గూండాయిజం చేస్తూ తమను ఇబ్బందులు పెడుతున్నారని పలువురు యువకులు ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తెచ్చారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ కొత్తగా పార్టీలో చేరిన వారు, రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలోనూ ముస్లింలకు జరుగుతున్న అన్యాయాన్ని గమనించి అనేకమంది ఆ పార్టీని వీడుతున్నారని అన్నారు. మీ అందరికీ ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, రాబోయే మన ప్రభుత్వంలో తగిన గుర్తింపు తప్పక ఇస్తామని నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు అహ్మద్, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, షేక్ ఫిరోజ్, షేక్ మియాజాన్, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ, 7వ వార్డు అధ్యక్షుడు గౌస్ బాషా, పార్టీ నాయకులు జియావుద్దీన్, ఖాదర్ బాషా, మాబాషా తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

### ఇంటూరి నాగేశ్వరరావు చేతులమీదుగా 220 మంది పాస్టర్లకు బట్టలు పంపిణీ

### హాజరైన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నూకసాని బాలాజీ, గూడూరి ఎరిక్షన్ బాబు





కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలను స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ప్రకాశంజిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా, నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి తరలివచ్చిన 220 మంది పాస్టర్లకు, ఇంటూరి నాగేశ్వరరావు బట్టలు పంపిణీ చేశారు. అంతకుముందు నేతలందరూ సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కేక్ కట్ చేశారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరులో తెలుగుదేశం పార్టీ తరపున ఇంటూరి నాగేశ్వరరావు

నూకసాని బాలాజీ మాట్లాడుతూ పీడిత ప్రజలకు అండగా నిలిచి, తన జీవితాన్ని త్యాగం చేయటంతో పాటు మానవాళికి గొప్ప సందేశం ఇచ్చిన వ్యక్తి ఏసుక్రీస్తు అని కొనియాడారు. ఇంటూరి నాగేశ్వరరావు పేదల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి అని అన్నారు. కందుకూరు టిక్కెట్ విషయంలో జరుగుతున్న ప్రచారాలను నమ్మవద్దని చెప్పిన బాలాజీ, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున ఆయనే పోటీ చేయడంతో పాటు మీ అందరి సహకారంతో తప్పక విజయం సాధిస్తారని వ్యాఖ్యానించారు.

ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ అన్నారు. కందుకూరులో పార్టీ కార్యకర్తలకు, ఇబ్బందుల్లో ఉన్నవారికి ఇంటూరి నాగేశ్వరరావు తోడుగా నిలుస్తున్నారని ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే గుండెల్లో నిలిచిపోయేలా పనిచేస్తారని





గెలవాలంటూ పాస్టర్లు దైవప్రార్థన చేసి దీవించారు.

ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభువు ఏసుక్రీస్తు బోధించినట్లుగా ప్రతి ఒక్కరూ శాంతి, ప్రేమ, దయాగుణం కలిగి ఉండాలని, తమకు తోచినంతలో ఎదుటివారికి సాయపడాలని అన్నారు. యేసయ్య చూపిన బాటలో నడవాలన్నారు.క్రిస్టియన్ సోదర సోదరీమణులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. పేదలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా సహాయం అందించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని నాగేశ్వరరావు తెలియజేశారు.

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ 43 వేల కోట్లు దోచేసి 16 నెలలు జైలు జీవితం గడిపిన జగన్మోహన్ రెడ్డి చేతికి అధికారం అప్పగిస్తే, రాష్ట్రం ఏ విధంగా నాశనమైందో ప్రతి ఒక్కరూ గమనించాలని అన్నారు. చిన్న దొంగతనం చేసిన వ్యక్తిని కూడా మన ఇంటివైపు రానివ్వబోమని, అలాంటిది గజదొంగ జగన్ కు రాష్ట్రాన్ని అప్పగించడం పెద్ద తప్పని అన్నారు. ఈ పరిస్థితుల్లో అందరూ న్యాయం వైపు నిలబడాలని కోరారు.

తెలిపారు. నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెవరెండ్ దేవ ప్రసన్న, టౌన్ చర్చ్ పాస్టర్ గడ్డం జాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు వల్లేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల వెంకటరమణయ్య, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు, నెల్లూరు పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు మోదడుగు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్, గోనుగుంట వెంకటేశ్వర్లు (తిమోతి) తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడి కట్టి... శబరిమలైకి...

### చీమకుర్తిలో ఘనంగా 'బూచేపల్లి' ఇరుముడి కార్యక్రమం





చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఇరుముడి కట్టి...శబరిమలైకి తరలిన బూచేపల్లి కుటుంబం. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టరు.బూచేపల్లి శివప్రసాదురెడ్డి కుమార్తె తన్వికారెడ్డి, కుమారుడు విద్యాధర్‌రెడ్డి అయ్యప్ప దీక్ష చేపట్టి సోమవారం శబరిమల యాత్రకు బయలుదేరారు. తొలుత చీమకుర్తి పట్టణంలోని శివాలయంలో ఆలయ ప్రదాన అర్చకులు ఎస్.కోటేశ్వరశర్మ, రాఘవేంద్రశర్మ ఆధ్వర్యంలో బూచేపల్లి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి, కుమార్తె తన్వికారెడ్డి, కుమారుడు విద్యాధర్‌రెడ్డిలు గురుస్వామిచే ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, సర్వదీక్షస్వాములు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ప్రకాశం డిప్లమో బాలికల జయభేరి



కందుకూరు, మేజర్‌న్యూస్: పాలిటెక్నిక్ (డిప్లమో) విద్యార్థినులు సైతం జిల్లా స్థాయిలో జరిగిన క్రీడల పోటీలలో సత్తా సాటి రాష్ట్ర జిల్లా విజేతలుగా నిలిచారని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఒంగోలు సమీ పంలోని ఈతముక్కల ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కాలేజీలో రెండు రోజులు పాటు జరిగిన జిల్లా స్థాయి ఆటల పోటీలలో, అథ్లెటిక్స్ లో కొన్ని విజయాలు సాధించారన్నారు. 400 మీటర్ల రిలే పరుగు పందెంలో ఎన్.కుమారి బృందం ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. లాంగ్ (బ్రాడ్) జంప్ లో, 100 మీటర్ల పరుగు పందెంలో కూడా కుమారి ద్వితీయ స్థానం సాధించారు. ఫస్ట్ ఇయర్ డిప్లమో విద్యార్థిని పి.ఎల్.శృతి 400 మీటర్ల రన్నింగ్ రేస్ మూడో స్థానంలో నిలిచారు. బాడ్మింటన్ డబల్స్ లో ఎం. మానస, కే.మంజు వాణి ద్వితీయ బహుమతిని అందు కున్నారని పర్యవేక్షకులు ఎస్.ఎం.మీరావలి,పిడి.సుబ్రహ్మణ్యంలు తెలిపారు.

# అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాల్సిందే



## నిర్లక్ష్యం చేస్తే ఉద్యమం ఉధృతం
## 7వ రోజుకు చేరిన అంగన్‌వాడీ సమ్మె, కలెక్టరేట్ వద్ద ఆందోళన

ఒంగోలు, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేదంటే ఆందోళన ఉదృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. సోమవారంతో అంగన్‌వాడీల సమ్మె 7వ రోజుకు చేరింది. ఒంగోలు జిల్లా కలెక్టరేట్ దగ్గర ఒంగోలు ఆర్డీఓ పరిధిలో ఉన్నటువంటి ప్రాజెక్ట్ కార్యకర్తలు, ఆయాలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి అధ్యక్షత కెవి సుబ్బమ్మ వహించింది అధ్యక్షత వహించింది ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రభుత్వం మా పోరాటం ఫలితంగా అంగీకరించిన హామీలను వెంటనే జీవోలు ఇవ్వాలని మా ప్రధానమైన డిమాండ్ కనిపించవేతనం అమలు 26 వేల రూపాయలు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలన పెన్షన్ ఇవ్వాలని ఇవ్వాలని తక్షణమే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఇది ప్రజా ఉద్యమంగా మారుతుందని అన్నారు ఈపాటికి లబ్ధిదారులు ప్రీస్కూల్ పిల్లలు గర్భిణీలు బాలింతలు జగన్ మామ జగనన్న అంగన్వాడీ టీచర్లు ఆయా వేతనాలు పెంచండి సమస్యల పరిష్కరించండి అని మాకు మద్దతు తెలియజేస్తున్నారు. ఈ రాష్ట్రంలో 35 లక్షల మంది లబ్ధిదారులకి అంగన్వాడీలు సేవలందిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మాకు మద్దతు తెలియజేసినటువంటి ప్రజానీకం అందరికీ చేస్తా ఉన్నాం ప్రభుత్వం వెంటనే మా సమస్యలు పరిష్కారం చేయకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సిఐటియు నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్వాడీలు న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం కోసం సిఐటియు ఎప్పుడూ అండదండగా ఉంటుందని పరిష్కరించే వరకు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు. జిల్లాకార్యదర్శి జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్వాడీలు న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జీవి కొండారెడ్డి, మహేష్, టి. రాము వందనం, పంకా సుబ్బారావు, అంగన్వాడి నాయకత్వం వెంకటరమణ ధనలక్ష్మి, మల్లేశ్వరి ప్రశాంత్ కుమారి, మొదలగు వారు పాల్గొన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతి అందజేశారు.

# స్పందన ఫిర్యాదులపై తక్షణ విచారణతో పరిష్కరిస్తాం

## జిల్లా ఎస్పీ మలిక గర్గ్
## ప్రకాశం జిల్లా పోలీస్ స్పందనకు 120 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్పందన ఫిర్యాదులపై తక్షణ విచారణతో పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ మలిక గర్గ్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ 'స్పందన'కు 120 ఫిర్యాదులు అందాయి. జిల్లాలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను ఎస్పీ స్వీకరించి, వారితో మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకొని, వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని ఫిర్యాదిదారులకు భరోసా కల్పించారు. ఎస్పీ ఆయా ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ నారాయణ స్వామి రెడ్డి, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ వి.శ్రీనివాసరావు, దిశ డిఎస్పీ శ్రీనివాసరావు, ఐసీసీఆర్ సిఐ దుర్గా ప్రసాద్, ప్యానెల్ అడ్వొకేట్ బివి. శివరామకృష్ణ, స్పందన ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.





# భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పడిపూజ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్డిగారికొత్తపల్లె గ్రామ పంచాయితీ ఉపసర్పంచ్, మండల వైసీపీ నాయకులు దుద్దుకూరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి హరిహర పుత్ర అయ్యప్పస్వామికి అభిషేకం మహాపడి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా పామూరు అయ్యప్ప స్వామి దేవస్థానం నందు ముందుగా స్వాములకు పూలమాలలు వేసి అనంతరం గణేష్, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, అయ్యప్పస్వామి లకు అర్చకులు పట్టాభిస్వామి అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పంచామృత ఫలాభిషేకం నిర్వహించి సకలస్వాముల దీక్షాపరుల భజనలతో పాటలతో మల్లె పూలు చల్లుకుంటూ ఉభయదాతలు దుద్దు కూరి శ్రీనివాసులు పదునెట్టంబడి పడి వెలిగించారు.

ఈ సందర్భంగా అయ్యప్ప, శివ, గోవిందా, భవాని, ఆంజనేయ మాలధారణ దీక్షాస్వాములు అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించిన దుద్దుకూరి శ్రీనివాసులు దంపతులను అభినందించి ఆశీర్వదించారు. అనంతరం స్వాములకు వివిధరకాల సద్ది ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వాములు, అభిమానులు పాల్గొన్నారు.

# మాలధారణ స్వాములకు శిద్దా అన్నదానం



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో మాలధారణ చేసిన స్వాములకు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు అన్నదానంను సోమవారం ఏర్పాటు చేశారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలధారణ చేసిన స్వాములకు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. శిద్దా కార్యాలయం మేనేజర్ మండాది సుబ్బారావు, బొగ్గారపు సుబ్బారావు, అచ్యుత్ ప్రకాష్, మండాది లోకేష్, గురుస్వామి, శివకోటిరెడ్డి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# నవశకంకు తరలిరండి



దర్శి, మేజర్‌న్యూస్: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు నవశకం సభ ఈ నెల 20వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు విజయనగరం జిల్లా, నెల్లిమర్ల నియోజకవర్గం, భోగాపురం మండలం, పొలిపల్లి గ్రామం, భూమాతా లేవుట్ నందు జరుగుతుందని అన్నారు. ఇది ముగింపు సభ కాదని జగన్మోహన్ రెడ్డి అక్రమ, అరాచక పాలనపై ఎన్నికల సమరశంఖారావం పూరించనున్నారని అన్నారు. ఈ సభకు ఉచితంగా ట్రైన్లు వేయడం జరిగిందని 19వ తేదిన రాత్రి 9 గంటలకు ఒంగోలు నుండి విజయనగరంకు ట్రైన్ నెంబర్-00712/00713 బయలుదేరుతుందని రాత్రికి భోజనం, ఉదయం అల్పాహారం ట్రైన్‌లోనే ఇస్తారని, దర్శి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి కోరారు.

# పిడిసీసీ బ్యాంకు నూతన సిఈవోగా కోటిరెడ్డి బాధ్యతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: పిడిసీసీ బ్యాంకు నూతన సిఈవోగా ఈ. కోటిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. సోమవారం కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు బ్యాంకు సీఈఓగా ఉన్న వై. ప్రకాష్ ప్రస్తుతం డీజిఎంగా వారి విధులు కొనసాగించుచున్నారు. ప్రస్తుత సిఈవో కోటిరెడ్డి వారి స్వస్థలం గుంటూరు. బ్యాంకింగ్ సర్వీసెస్ నందు 36 సంవత్సరాల అనుభవం ఆంధ్ర బ్యాంకులో ఉద్యోగం ప్రారంభించి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజిఎంగా ఇటీవల రిటైర్డ్ అయ్యారు. ఆప్కాబ్ వారి కామన్ సెలెక్షన్ ప్రాసెస్ ద్వారా ఫిట్ అండ్ ప్రాపర్ క్రైటీరియాలో సీఈవోగా నియమితులైయ్యారు. నూతన సిఈవోకి బ్యాంకు చైర్మన్ బన్ని, ఉద్యోగులు పుష్ప గుచ్చాలతో అభినందనలు తెలియజేశారు.

# పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం

## దామచర్లకు నూతన పొదవులు పొందిన మైనారిటీ సెల్ నాయకుల కృతజ్ఞతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యదర్శులుగా నూతనంగా నియామకం పొందిన షేక్ మహబూబ్ బాషా, షేక్ సిలార్ సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మీ ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ విజయానికి అశేషంగా కృషి చేస్తామని శిలార్, మహబూబ్ పేర్కొన్నారు. ముందుగా దామచర్ల జనార్ధన్‌ను నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పఠాన్ హనీఫ్ ఖాన్, ఒంగోలు పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, నగర మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అజీస్, మైనారిటీ సెల్ నాయకులు అమరుల్లా, ఆరిఫా, మున్నా (గోల్డ్), షంషుద్దీన్, బక్షి, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సహకరించాలి - సర్పంచ్‌లు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గ్రామాల అభివృద్ధికి యంపిడిఓ సహకరించాలని కెల్లంపల్లి, ఊళ్ళగల్లు గ్రామాల సర్పంచ్‌లు కోరారు. నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన యంపిడిఓ శంకరరావును కెల్లంపల్లి సర్పంచ్ జమ్ముల గురవయ్య, ఊళ్ళగల్లు సర్పంచ్ జనమాల పిచ్చయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. తమ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధికి నిధులు కేటాయించాలని శాలువా, పూలమాలతో సన్మానించారు.

## డాక్టరేట్ అందుకున్న రాఘవరావు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: గిరిజన మండలాలలో పరిశోధన చేసి డాక్టరేట్ బిరుదును,భట్టిప్రోలు మండలంలోని రాచూరు గ్రామానికి చెందిన చిలకా రాఘవరావు అందుకున్నారు.గిరిజన తెగల ఆర్థిక అభివృద్ధిపై విత్త సంస్థలు ఎలాంటి ప్రభావం చూపుతున్నాయో అనే అంశంపై విశాపట్నం గిరిజన మండలాల నందు పరిశోధన చేసినందుకు గాను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అవార్డును రాఘవరావు అందుకున్నారు.ఈ సందర్భంగా రాఘవరావు మాట్లాడు తూ డాక్టర్ ఎన్ నిర్మలమణి పర్యవేక్షణలో పీ హెచ్ డి పూర్తి చేసి ఎకనమిక్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి అయిన ప్రొఫెసర్ కె మధుబాబు చేతుల మీదుగా డాక్టరేట్ ను అందుకున్నానన్నారు. రాఘవరావు ప్రస్తుతం రేపల్లె పురపాలక సంఘం నందలి,సచివాలయంలో వెల్ఫేర్ సెక్రెటరీగా విధులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా రాఘవరావును పురపాలక సంఘ చైర్పర్సన్ కట్టా మంగా సుబ్బారావు, కమిషనర్ విజయసారథి,సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు,మిత్రులు,బంధువులు, ప్రత్యేకంగా అభినందించారు.

## షష్టి పూజల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వేమూరుమండలంలోని చావలి గ్రామంలో వేంచేసియున్న శ్రీవాలేశ్వరాలయంలో సోమవారం నిర్వహించిన సుబ్రహ్మణ్య షష్టి పూజల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు.ఆలయ అర్చకులు మణికంఠశర్మ వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ వాలేశ్వర స్వామి,శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారలకు వెంకటేశ్వరరావు గోత్ర,నామాలతో విశేషంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్,చావలి సర్పంచ్ శ్రీనివాసరావు మండల ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర సీతారామయ్య,టిడిపి నాయకులు దాది లక్ష్మణరావు, ఇక్కుర్తి నాగయ్య,దొప్పలపూడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసి చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయాలి

## - ఎమ్మెల్యే బుర్రా




కనిగిరి, మేజర్‌న్యూస్: ఏఎంసీ చైర్మన్ సిహెచ్ సాల్మన్ రాజు ప్రమాణ స్వీకారోత్సవం ఈనెల 20న ఉదయం 10 గంటలకు బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ప్రక్కన జరుగుతుందని వైసీపి శ్రేణులు ,ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ కోరారు. స్థానిక వైయస్సార్ భవన్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన సాల్మన్ రాజును సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏ.ఎం.సి చైర్మన్‌గా ఎన్నిక చేయడం జరిగిందన్నారు. జగనన్న పేద బడుగు బలహీన వర్గాల వారికి మంచి మంచి పదవులు ఇచ్చి రాజకీయంగా అభివృద్ధి చేస్తున్నారని ఇది చాలా శుభ పరిణామమని అన్నారు.ప్రమాణ స్వీకారోత్సవం తదుపరి జగనన్న అడ్వా న్స్ పుట్టినరోజు వేడుకలు జరుగు తాయని పాస్టర్లకు,ముస్లిం ఇమామ్‌లు, మౌజంలకు బట్టలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, సింగిల్ విండో అధ్యక్షులు సంగు సుబ్బారెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, రామనబోయిన శ్రీనివాస్, చింతం శ్రీను, జి.హుస్సేన్రెడ్డి, గాయం బలరామిరెడ్డి, భువనగిరి వెంకటయ్య, తమ్మినేని సుజాత, బైరెడ్డి తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్లు బొర్రారెడ్డి, ఎక్కంటి మధు, గజ్జల వెంకటరెడ్డి, శ్రీరాం సతీష్, కాకర్ల వెంకటేశ్వర్లు, పువ్వాడి రాంబాబు పాల్గొన్నారు.

# గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకుంటాం - ఎంపీడీఓ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వాయల మస్తానమ్మ అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎల్.చెంచమ్మ మాట్లాడుతూ సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు పంపిణీ జరుగుతుందని, ఆరోగ్యశ్రీ కింద 25 లక్షల వరకు ఉచిత సేవలను ఎలా వినియోగించుకోవాలో ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పిస్తారని ఆమె తెలిపారు. స్థానిక పశు వైద్యశాల అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని వైస్ ఎంపీపీ ఫజల్ సభా దృష్టికి తెచ్చారు. పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సురేష్ నాయుడు 15 రోజుల క్రితమే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన ఎస్ఐ బాజీ రెడ్డి పశు వైద్య శాలను పరిశీలించారని సమావేశంలో ఆయన తెలిపారు. అంగన్వాడీలు సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ కేంద్రాల ద్వారా బాలింతలకు, గర్భవతులకు అందాల్సిన పౌష్టికాహారం, సామాగ్రిని అందజేస్తు న్నట్లు సిడిపిఓ బి.విజయ్ కుమారి సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డప్పు కళాకారులకు పెన్షన్ మంజూరు చేయాలి



దర్శి, మేజర్‌న్యూస్: ఏఎస్‌డబ్ల్యూ ఆఫీసులో స్పందన కార్యక్రమంలో దళిత డప్పు కళాకారులకు పెన్షన్‌లు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర దళితసేన దర్శి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఏఎస్‌డబ్ల్యూఓ రజియా బేగంకు వినతిపత్రంను అందచేశారు. దళిత డప్పు కళాకారులకు ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర దళితసేన దర్శినియోజకవర్గ ప్రధానకార్యదర్శి రాచపూడి.మోషే మాట్లాడుతూ తూర్పు చౌటపాలెం గ్రామ దళితులు డప్పుపై ఆధారపడి జీవనం సాగిస్తున్న దళిత డప్పు కళాకారులకు ప్రభుత్వం డప్పు కళాకారులు ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత డప్పు కళాకారులు గ్రామాలు జరిగే పెళ్లిళ్లకు దేవుళ్ళ, శవం చనిపోతే ఊరేగింపులకు తన వృత్తిపై జీవనం సాగిస్తున్న దళిత డప్పు కళాకారులు ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. దర్శి ఏఎస్‌డబ్ల్యూ రజియా బేగం మాట్లాడుతూ పరిశీలించారు అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన దర్శినియోజకవర్గం అధ్యక్షులు జి.ప్రేమ్ కుమార్, రాచపూడి ఎలమంద, టీఏ స్కేలు, రాచపూడి. పెద్ద సాల్మాను తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ వాడకం వలన మానవ మనుగడకు ముప్పు




మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ వాడకం మానవ మనుగడకు ముప్పు వాటిల్లుతుందని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రశాంతంగా జీవిద్దాం అని నివేదిత రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ బి.కళావతి అన్నారు. సోమవారం మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీలో నివేదిత రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం ప్లాస్టిక్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ బి.కళావతి మాట్లాడుతూ ప్లాస్టిక్ పదార్థాలను కవర్లను వాడి పడేయడం వలన భూమిలో సంవత్సరాలు తరబడి అలానే ఉంటదని దాని వలన అనేక రుగ్మతల బారిన పడుతున్నామని వాటిని తిన్న జీవులు కూడా ప్రమాదంలో పడిపోతాయని, రానున్న కాలంలో మానవ మనుగడకు తీవ్ర పరిణామాలు ఏర్పడతాయని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలందరూ ప్లాస్టిక్ వాడకం పై అవగాహన కలిగి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని,తద్వారా ప్రశాంతంగా జీవించుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.పి.సుధారాణి, వాలంటీర్ నాగమణి, పొదుపు సంఘాల సభ్యులు రాణెమ్మ, సంతోషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి మండల కేంద్రమైన వెలిగండ్ల పంచాయతీ పరిధిలోని తాడివారిపల్లి గ్రామానికి చెందిన ఇండ్ల అడివయ్యా 45 సంవత్సరాలు స్థానిక వెలిగండ్ల బస్టాండ్ నుంచి కనిగిరికి ఆటో తీసుకుని ప్రయాణికులతో తీసుకెళ్తుండగా మార్గమధ్యలో కళ్ళు తిరిగి సైడ్ ఆపి ప్రయాణికులను రక్షించి అనంతరం అతనికి కాళ్లు చేతులు పీకబోతుండగా స్థానిక ఆర్ఎంపీ డాక్టర్‌కి చూపించగా సీరియస్‌గా ఉందని డాక్టర్ చెప్పగా కనిగిరి తీసుకెళ్లమని చెప్పగా అతను కనిగిరి తీసుకెళ్లి అక్కడ నుంచి ఒంగోలు తీసుకెళ్తుండగా మధ్యలో పొగాకు బోర్డు సమీపంలోదగ్గరికి వెళ్లిన తర్వాత మృతి చెందాడు. ఆటో డ్రైవర్‌కి భార్య, కుమార్తె, కుమారుడు కలరు.

## 10 లీటర్ల నాటు సారాయి స్వాధీనం



నగరం, మేజర్‌న్యూస్: బాపట్ల పోలీసు అడిషనల్ సూపరింటెండెంట్ వారి ఆదేశాల మేరకు స్థానిక ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ దేవర శ్రీనివాసరావు తన సిబ్బందితో సోమవారం మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామానికి చెందిన పేరం వెంకటేశ్వరమ్మ వద్ద గల 10 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసికొ న్నారు. గుడ్డికాయలంక పరిసర ప్రాంతా ల్లో ఇది మూడో కేసు నమోదైందని, ముద్దాయిపై కేసు నమోదుచేసి అరెస్టుచేసినట్లు సిఐ శ్రీనివాసరావు చెప్పారు. తమ పరిధిలోని చెరుకుపల్లి, నిజాంపట్నం, నగరం మండలాల పరిధిలో ఎక్కడైనా బెల్ట్‌షాపులు నిర్వహించినా, నాటుసారాయి అమ్మకాలు జరిపినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సిఐ శ్రీనివాసరావు వెంట ఎస్ఐ రవికుమార్, రేపల్లె, నగరం ఎస్ఐబి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 ఉద్యోగాలకు ఉచిత అవగాహన సదస్సు

నగరం, మేజర్ న్యూస్ : ఎంతో కాలంగా నిరుద్యోగులు ఎదురు చూస్తున్న ఎపిఎస్సీ గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైందని, దీనిపై ఉచిత అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు యుటిఎఫ్ నాయకులు పలువురు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన నగరంలో వారు మాట్లాడుతూ యుటిఎఫ్, జెవివి, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు తెనాలి ఎన్జీఓ కళ్యాణ మండపంలో ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామ న్నారు. ప్రధాన వక్తగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పాల్గొని విద్యార్థులు పరీక్షకు ఎలా సన్నద్ధం కావాలి, పరీక్షా విధానం, సిలబస్‌పై పూర్తి అవగాహన కల్పిస్తారన్నారు. నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసికోవాలన్నారు. సదస్సులో పాల్గొనే అభ్యర్థులకు 120 పేజీల మెటీరియల్ ఉచితంగా అందిస్తారని చెప్పారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంవిబి సుబ్రహ్మణ్యం, స్థానిక మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె. రాంబాబు, సిహెచ్ కోటేశ్వరరావులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సెమీ క్రిస్మస్ సంబరాలు

## - జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ పాస్టర్లకు వస్త్రాల పంపిణీ






మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని యస్సి, బిసి కాలనీలోని వెలుగు ఆఫీస్ నందు జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ద్వారా ఏర్పాటు చేయబడిన గ్రాండ్ క్రిస్మస్ గ్రాండ్‌గా ప్రభువుకు మహిమకరంగా, సంబరాలను అంగరంగ వైభోగాలతో జరిగాయని జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఫౌండర్, డైరెక్టర్ బిషప్ రెవ.డాక్టర్ గుర్రం శేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వాక్యోపదేశకులుగా విచ్చేసిన ఐ.యమ్.ఏ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ రెవ.డాక్టర్ ఐజక్ సుందర రాజా, జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఫౌండర్, డైరెక్టర్ బిషప్ రెవ.డాక్టర్ గుర్రం.శేఖర్, వినుకొండ జయధ్వని మినిస్ట్రీస్ ఫౌండర్ పాస్టర్ జాన్ పీటర్ క్రిస్మస్ కేక్ కట్ చేసి దైవ సందేశం అందించడం జరిగింది. ఈ గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్‌కి విచ్చేసిన 500 మంది పశ్చిమ ప్రకాశంలోని పాస్టర్స్‌కి, పాస్టరమ్మలకి జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఫౌండర్ డైరెక్టర్ బిషప్ రెవ.డాక్టర్ గుర్రం శేఖర్, జె.ఎల్‌యమ్ సొసైటీ ట్రెజరర్ బెన్ని సునీతారూత్ నూతన వస్త్రములు బహుకరించి 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ జిల్లా సెక్రటరీ పాస్టర్ బి.అగస్టీన్, గజ్జలకొండ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ పి.శామ్యూల్, ఫాధర్ జాన్ రంగయ్య, రిటైర్డ్ తహసీల్దార్ జి.జయపాల్, మార్కాపురం తెలుగు బాప్టిస్ట్ ఫీల్డ్ జీసి మెంబర్ విలియమ్స్ బాబు క్రిస్మస్ శుభాకాంక్షలు అందించడం జరిగింది. ఈ గ్రాండ్ క్రిస్మస్ కార్యక్రమంలో జె.ఎల్ యమ్ కో ఆర్డినేటర్ విజయ్ కుమార్, మినిస్ట్రీస్ సూపర్వైజర్స్ సాల్మన్, ఏసన్న, రామ్ సింగ్ నాయక్, ప్రసన్న కుమార్, ఏడుకొండలు, రామ్మూర్తి నాయక్, సునీల్ సుభాకర్, బుట్టి దిలీప్ కుమార్, ప్రభుదాసు, యిర్మియా, ఏలీయా, రత్న శ్రీ, జె.ఎల్ యమ్ ఫీల్డ్ వర్కర్స్ కుటుంబాలతో పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యల పరిష్కరించకపోతే భారీ మూల్యం తప్పదు

## - భారీ నిరసన ర్యాలీ, ఆర్డీవో కార్యాలయం ముట్టడి




కనిగిరి, మేజర్‌న్యూస్: అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే వైసీపీ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ తెలియజేశారు. సోమవారం అంగన్వాడీల సమ్మెలో భాగంగా కనిగిరి పట్టణంలో రెవిన్యూ డివిజన్లోని కనిగిరి, వెలిగండ్ల, పొదిలి, దర్శి, కొండేపి ప్రాజెక్టుల పరిధిలోని అంగన్వాడిలు భారీ నిరసన ప్రదర్శన ర్యాలీని నిర్వహించారు. సుమారు కిలోమీటర్ మేర అంగన్వాడీలు ర్యాలీతో వీధులు ఎరుపు మయంగా మారాయి. అనంతరం కనిగిరి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవోను అడ్డుకొని కార్యాలయాన్ని ముట్టడించారు. ఆర్డీవో పి.జాన్ ఇర్విన్‌కు వినతి పత్రాన్ని తమ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.సమస్యల పరిష్కార సాధన కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వ వైఖరి నిరంకుశంగా ఉండడం సరికాదనీ ఆయన అన్నారు. అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టడం, కేంద్రాలను ఇతరులకు అప్పగించడం ఎంతవరకు సమంజసం అన్నారు. వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ఉద్యమం తీవ్రతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రఫీయా, ఎస్.సుజాత అధ్యక్షత వహించగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి, జెవివి నాయకులు వి.మాలకొండ రెడ్డి,యుటిఎఫ్ నాయకులు అబ్దుల్ అలీ, సిఐటియు జిల్లా నాయకులు పీసీ కేశవరావు, మాల్యాద్రి, ఆర్.మాలకొండయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రసాద్, ఖాదరవలి, ఐద్వా నాయకులు బషీర, ప్రసన్న, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు అచ్చమాంబ, శోభ, రజిని, రాజ్యలక్ష్మి, మనో రంజిత, సీత మాధవి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మైనార్టీల దినోత్సవం సందర్భంగా గిద్దలూరు పట్టణంలో ఉన్న షాదిఖానా ఫంక్షన్ హాల్ నందు



మండల న్యాయసేవాధికార సంస్థ,గిద్దలూరు వారు ప్యానల్ న్యాయవాదులచే న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయ వాది షేక్.ఫాజిల్ మాట్లాడుతూ భారత దేశంలో నివసించే ఏ మతానికి సంబం ధించిన వ్యక్తి అయిన భారత రాజ్యాంగం ప్రకారం మాత్రమే జీవించాలన్నారు. అందులో పొందు పరచిన హక్కులు, విధులను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఏ వ్యక్తి అయిన న్యాయ సహాయం, న్యాయవాది కొరకు మండల న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎం.పిచ్చయ్య, డి.సిద్దయ్య, కె.జనార్ధన్ రాజు, ముస్లిం మైనారిటీ అభివృద్ధి సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, మత పెద్దలు పాల్గొన్నారు.

## కొండపేటలో రబీ ఈ-పంట నమోదు పరిశీలన



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గిద్దలూరు, కొండపేట గ్రామాల్లో రబీ సీజన్ ఈ -పంట నమోదును విజయ భాస్కర్ రెడ్డి.వై మండల వ్యవసాయ అధికారి, గిద్దలూరు పరిశీలించారు. రబీ సీజన్లో వేసిన ప్రతి ఒక్క పంటను రైతులు ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ-పంట నమోదు చేసుకున్నవారికి మాత్రమే పంటలకు గవర్నమెంట్ నుండి వచ్చే ఇన్పుట్ సబ్సిడీ, పంట ఇన్సూరెన్స్, పంటల కొనుగోలు, సున్నా వడ్డీ మొదలైన పథకాలు వర్తిస్తాయని రైతులందరూ తప్పకుండ ఈ-పంట నమోదు చేయించు కోవాలని తెలిపారు. అదేవిదంగా ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు రైతు భరోసా అందని కౌలు రైతులు, దేవాదాయ శాఖ భూములు చేసుకొనే వారు రైతు భరోసా సిబ్బందిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు.

## నియోజకవర్గ చైర్మన్‌గా ఏడుకొండలు



పొదిలి,మేజర్‌న్యూస్ : ఆల్ ఇండియా కాపు ఫెడరేషన్ మార్కాపురం నియోజకవర్గ చైర్మన్‌గా మలిశెట్టి ఏడుకొండలు నియమితులయ్యారు. మాజీ మంత్రి బోండా ఉమా చేతుల మీదుగా ఏడుకొండలు నియామక పత్రాన్ని అందుకున్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ

అద్దంకి, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల నందు యువతి యువకులకు ఉపాధి నిమిత్తం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు తెలిపారు. పదవ తరగతి మరియు ఆ పైన చదివి 15 సంవత్సరాలు నిండిన నిరుద్యోగ యువతీ యువకులకు డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కోర్స్ నందు మూడు నెలల ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. తద్వారా వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల యువతీ యువకులు ఈనెల 23వ తేదీ లోగా గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు జి గోపీచంద్ సెల్ నం: 9542970871 ను సంప్రదించాలని కోరారు.

## వివాహ వేడుకలో అన్నా కృష్ణచైతన్య

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో



గంగరపు నాగిరెడ్డి, రమణమ్మ కుమార్తె వివాహానికి హాజ నూతన వధూవరులను శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు తనయుడు డాక్టర్ అన్నా కృష్ణచైతన్య పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## - రుగ్మతలు లేని సమాజం కోసం పాటుపడదాం

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని హాండ్స్ ఆఫ్ కంపాషన్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో సోమవారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ తెలగాల ఆనంద్ బెంజిమెన్ - మాధురి మాట్లాడుతూ రుగ్మతలు లేని సమాజ నిర్మాణం కోసం సంస్థ నిరంతరం పనిచేస్తుందని, ప్రార్ధించే పెదవుల కన్నా సాయం



చేసే చేతులు మిన్న సూక్తితో ముందుకు వెళ్తున్నామని అన్నారు. క్రిస్మస్ పండుగ ప్రతి కుటుంబంలో, ప్రతి వ్యక్తి జీవితంలో సంతోషాలను, ఆనందాలను పంచాలని కోరారు. ప్రతి ఒక్కరి హృదయాలలో ప్రేమ కలిగి జీవిస్తూ, క్రీస్తు బోధనలు అనుసరణీయంగా పాటిస్తూ, ప్రేమ, సమాధానం, దీర్ఘశాంతం, కరుణ, జాలి, దయ కలిగి జీవించడమే నిజమైన క్రిస్మస్ అని పాస్టర్ ప్రభాకర్ అన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రిటైర్డ్ ప్రిన్సిపాల్ సింగ్ మాస్టరు, స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ విజయబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్, ప్రముఖ న్యాయవాది ఝాన్సీ రాణి తదితరులు మాట్లాడుతూ హాండ్స్ ఆఫ్ కంపాషన్ స్వచ్ఛంద సంస్థ హెచ్ఐవి, ఎయిడ్స్ వంటి ప్రోగ్రాం చేస్తూ, ప్రజలను చైతన్య వంతులను



చేయడమే కాక, ఆ వ్యాధి చోకకుండా తీసుకునే ముందు జాగ్రతలను తెలియపేరుస్తూ, వ్యాధి చోకిన వ్యాధిగ్రస్తులకు అండగా భరోసాగా నిలుస్తూ వస్తున్న సంస్థ కార్యకలాపాలను ప్రశంసించారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి ఒకరినొకరు ప్రేమానురాగాలు పంచుకొన్నారు. అనంతరం పేదలకు సంస్థలో సేవాభావం కలిగి పనిచేస్తున్న ప్రతినిధులకు హాండ్స్ ఆఫ్ కంఫాషన్ సంస్థ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్ చేతుల మీదుగా బట్టల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హాండ్స్ ఆఫ్ కంఫాషన్ ప్రాజెక్టు మేనేజర్ కె.ఐజాక్ బాబు, లోక్ అదాలత్ నాయకులు వలీ సాహెబ్, సంస్థ ప్రతినిధులు పి.తిరుమలయ్య, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు అద్దంకిలో వైసిపి కార్యకర్తల సమావేశం

### - సెమీ క్రిస్మస్ వేడుకలు

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి సింగరకొండ రహదారిలోని కూకట్ల కన్వెన్షన్ హాలు నందు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పానెం హనిమి రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం మరియు సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఆయన ప్రతినిధి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్, బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణ, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వైవి భద్రారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు మారం వెంకారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆయా మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ మరియు మండల పార్టీ కన్వీనర్లు, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పార్టీ అనుబంధ విభాగాల నేతలు అందరూ హాజరు కావాలని కోరారు.

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని స్థానిక విద్యా శాఖాధికారి కార్యాలయం ఎదుట సోమవారం ఉదయం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెచ్ఆర్ పాలసీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా టి ఏ సి ప్రతినిధులు మాట్లాడుతూ సమగ్ర శిక్షలో గత 12 సంవత్సరాల నుండి



పని చేస్తున్నటువంటి కాం ట్రాక్టు ఉద్యోగులకు ముఖ్య మంత్రి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పాదయాత్రలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ కూడా తాము అధికారంలోకి రాగానే ఎటువంటి షరతులు లేకుండా దశలవారీగా రెగ్యులర్ చేస్తామని మాట ఇచ్చాడని అయితే అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తయిన రెగ్యులర్ చేయకపోగా నెలవారీ జీతాలు కూడా చెల్లించకుండా తమ కుటుంబాలను రోడ్డున పడేసి అప్పుల ఊబిలోకి తోసేసారని అన్నారు. ఈనెల 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకు పెన్డౌన్ కార్యక్రమాలు, 20వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలోకి వెళు తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఎం పి బాపట్ల జిల్లా భరోసా కన్వీనర్ ఎం రమేష్, సిఆర్ఎంటి సభ్యులు శంకరరావు, పుణ్యవతి, రామకృష్ణ, డేటా ఎంట్రీ ఆపరేటర్ స్వాములు, అకౌంటెంట్ సుబ్బయ్య, శ్రీనివాసరావు, మెసెంజర్ కృపారావు పాల్గొన్నారు.

## 'ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ' కు ఘననివాళులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. సోమవారం స్థానిక యు.టి. ఎఫ్. భవనంలో ఎమ్మెల్సీ షేక్



సాబ్జీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘననివాళు లర్పించారు. షేక్ సాబ్జీ ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా యుటిఎఫ్ తరపున 2021లో విజయంసాదించారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉన్న షేక్ సాబ్జి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం విస్తృతంగా శ్రమించారన్నారు. ఆయన మృతితో ఉపాధ్యాయ సంఘాలన్నీ దిగ్భ్రాంతికి గురిఅయ్యాయని, మంచి నాయకుడ్ని ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు కోల్పోయాయన్నారు. నివాళులర్పించిన వారిలో యు.టి.ఎఫ్., సిఐటియు., ప్రజాసంఘాల ప్రతినిధులు ఉన్నారు.

## ప్రదాన మంత్రి ఆదర్శయోజన గ్రామసభ



టకొనకనమిట్ల,మేజర్‌న్యూస్ : మండలంలోని నాగంపల్లి క్రిస్టియన్ పాలెంలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన గ్రామసభ సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా ఎంపిడిఓ అద్దంకి శ్రీనివాస్‌మూర్తి పాల్గొన్నారు. అవసరమైన పనులు గుర్తించి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తాతిరెడ్డి చిన్న వె ంకటరెడ్డి, ఎంపిటిసీ కోంద్రు వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి ఖాశీం తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపు మనందరి బాధ్యత

### ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా ర్యాలీ, మానవహారం





అద్దంకి, మేజర్ న్యూస్: విద్యుత్ పొదుపు మనందరి బాధ్యత అని ఆ శాఖ ఈ ఈ నల్లూరి మస్తాన్ రావు అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా సింగరకొండ రహదారిలోని విద్యుత్ శాఖ కార్యాలయం నుండి భవాని సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఈ ఈ నల్లూరి మస్తాన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందరికీ నాణ్యమైన, మెరుగైన విద్యుత్ అందించాలన్నదే లక్ష్యం అని, అందులో భాగంగానే ప్రతి ఒక్కరికి విద్యుత్ వాడకం పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ వారోత్సవాల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కరెంటు లోడ్ ఎక్కువగా ఉండే సమయాల్లో అత్యవసర పనులకు మాత్రమే విద్యుత్ ను పొదుపుగా వినియోగించాలని దీనివలన అందరికీ నాణ్యమైన విద్యుత్ అందించడంలో భాగస్వామ్యులు అవుతారని తెలిపారు. బొగ్గు, గ్యాస్, క్రూడ్ ఆయిల్ లాంటి ఇంధనాలు ఇప్పటికే అతి వేగంగా తరిగిపోతున్నాయని, వీటిని బాధ్యతాయుతంగా వాడటం వల్ల రేపటి తరాలకు కూడా ఆదర్శప్రాయంగా నిలుస్తామన్నారు. ఇంధనాన్ని ఆదా చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అద్దంకి, మార్టూరు ఏడిఈ లు సత్యనారాయణ, సురేంద్ర, ఏ ఏ ఓ సురేష్, అద్దంకి డివిజన్ పరిధిలోని ఆయా మండలాల ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో 'మద్దాళి'కి ఇందిరాగాంధీ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణానికి చెందిన శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవా ఫౌండేషన్ సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు మద్దాళి మాధవరావుకు హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ప్రదాని ఇందిరా గాంధీ అంతర్జాతీయ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును మద్దాళి మాధవరావు అందుకున్నారు. శెట్టిబలిజ భవన్లో జరిగిన జాతీయ పురస్కార వేడుకల్లో కేఆర్ ఫౌండేషన్ మరియు లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన దక్షిణాది రాష్ట్రాల జాతీయ సేవ పురస్కారా వేడుకల్లో భాగంగా అరుదైన గౌరవం మద్దాళి మాధవరావుకు దక్కింది. సామాజిక సేవా రంగంలో మద్దాళి మాధవరావు చేసిన సేవలను గుర్తించి



పురస్కారం అందుకోవటం జరిగింది సమాజ సేవలో తన వంతు బాధ్యతగా నిర్విరామంగా సేవలు చేస్తున్న మద్దాళి మాధవరావు కృషిని ప్రతి ఒక్కరూ అభినందించారు. సంస్థ నిర్వాహకులు డాక్టరు.బి.నాగరాజు మరియు కె.బుచ్చేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మద్దాళి మాధవరావును ప్రశంసాపత్రం, మెమెంటో, శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి పురస్కారాన్ని అందజేశారు. ముఖ్యఅతిదిలుగా డాక్టరు.శైలజా సుధాదేవి నాయుడుతో పాటు సమాజసేవకురాలు గంగవరపు పద్మ మరియు నాట్యగురువులు పి.లక్ష్మి తులసి, సంచలన స్కూల్ టి.లక్ష్మి మరియు శేష భట్ట రజిత ఆచార్య తదితరులు చేతుల మీదగా మద్దాళి మాధవరావు అవార్డును అందుకోవటం జరిగింది. సినీ హీరో చంద్రమోహన్ జాతీయ కళారత్న స్మారక పురస్కారంను మద్దాళి మాధవరావుకు అందజేసి ఘనంగా సన్మానించారు. సామాజిక సేవా రంగంతోపాటు కళారంగంలో మద్దాళి మాధవరావు చేసిన సేవలు ఎందరో కళాకారులకు సమాజ సేవకులకు ఆదర్శనీయమన్నారు. మద్దాళి మాధవరావు మాట్లాడుతూ తాను చేసిన సామాజిక సేవలకు గుర్తింపుగా 525 జాతీయ పురస్కారాలు, 2025 సేవా కార్యక్రమాలు, 25 రజిత పతకాలు, 25 స్వర్ణ కంకణాలు, 5 గౌరవడాక్టరేట్లు దక్కించుకున్నానని విలేకర్లకు తెలియజేశారు. పలువురు పట్టణ ప్రముఖులు, కళా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, సాహిత్య సంస్థలు "మద్దాళి" కి అభినందనలు తెలియజేశారు.

## జెరాక్స్ కం ప్రింటర్ బహుకరించిన ఏవిఎం రావు



పొదిలి,మేజర్‌న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొదిలి పూర్వ విద్యార్థి ఏ.వి.ఎం.రావు తాను చదువుకున్న పాఠశాలకు రూ.27,700ల విలువైన జెరాక్స్ కం ప్రింటర్ సోమవారం బహుకరించారు. వీరు వృత్తి రీత్యా హైదరాబాదులో ఉంటున్నారు. తాను చదువుకున్న పాఠశాలకు ఇతోధకంగా సాయపడాలని భావించి జెరాక్స్ కం ప్రింటర్ కొనుగోలు చేసి పంపించారు. ఆ ప్రింటర్‌ను ఏవిఎం.రావు తరుపున స్థానిక సుజాత మెడికల్స్ అధినేత రావూరి సుధాకరరావు, పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు డి.వి. పద్మావతికి అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని దాతలను అభినందించారు.

## సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె

ఇంకొల్లు, మేజర్ న్యూస్: మా సమస్యలు ప్రభుత్వం పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తూనే ఉంటామని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడు రోజుల నుంచి చేస్తున్న సమ్మెను సోమవారం కూడా అంగన్‌వాడీ కార్యకర్తలు కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఈ నెల 19వ తేది తహశీల్దార్ కార్యాలయాల వద్ద వంటా వార్పు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాగండ్ల వెంకటరావు, బి సరళ, లక్ష్మీకుమారి, అనురాధ, దేవమణి, శ్రీదేవి, జ్యోతి, సంధ్య, రత్నకుమారి, సుజాత, చెంచులక్ష్మి, పరమ గీతం, ఉదయశ్రీ తదితర మండల అంగన్‌వాడీ కార్యకర్తలున్నారు.

## ముగిసిన ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు

ఇంకొల్లు, మేజర్ న్యూస్: రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ ఆవరణలో గత నాలుగు రోజుల నుంచి జరుగుతున్న ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు




విజయవంతంగా ముగిశాయని మేడూరి సత్యనారాయణ అన్నారు. స్థానిక రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ ఆవరణలో చివరి రోజు అయిన సోమవారం ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హేతువాద సంఘం ప్రధాన కార్యదర్శి మేడూరి సత్యనారాయణ మాట్లాడుతూ విశ్వం నియమబద్ధం అన్నారు. పరిసరాల జ్ఞానం సత్యాలతో మానవుడు అవగాహన పెంచుకుని పరిసరాలను తనకు అనుకూలం గా మార్చుకుని స్వేచ్ఛను పొందుతున్నాడన్నారు. అనంతరం మేడూరి సత్యనారాయణ రచన అయిన నా రచనలు అనే గ్రంథాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భారత హేతువాద సంఘం వైస్ ఛైర్మన్ శ్రీనిపట్టతానం(కేరళ), కేరళ కార్యవర్గ సభ్యుడు అబ్దుల్ కలాం, కరి హరిబాబు, నల్లమోతు రాధాకృష్ణ, కాకి రాజశేఖర్, పెంట్యాల రాజా, కరణం రవీంద్రబాబు, అబ్రహాం లింకన్, రాజశేఖర్, తూమాటి హరిబాబు, లోహియా, కళ్యాణం చంద్రశేఖర్, జి పర్వతయ్య, రేజేటి వెంకటేశ్వర్లు, హసం తార, గోరంట్ల శాంతారామ్, ఆసోది వెంకటేశ్వరరెడ్డి, అహ్మద్ భాష తదితర హేతువాద సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో చీమకుర్తి క్రీడాకారులకు పతకాలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఇటీవల రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలల్లో చీమకుర్తి పట్టణానికి చెందిన క్రీడా కారులు సిరివేరు భార్గవ శివ కార్తికేయ మరియు ఏల్చూరి కుశ్వంత్ కుమార్ రాష్ట్రస్థాయిలో పతకాలు సాదించారు. విజయ నగంలో డిఎస్ఏ స్టేడియంలో జరిగిన అండర్



14 సబ్ జూనియర్ ఇపి టీం విభాగంలో రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోలీలల్లో సిల్వర్ మెడల్స్ సాదించారు. ఈ సంద ర్భంగా టీం కోచ్ డి.రాజు మాట్లాడుతూ తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాదించినందుకు ఎంతో ఆనందంగా ఉందని, జాతీయస్థాయిలో మెడల్స్ సాదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు ప్రకాశం జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వి.నాగేశ్వరరావు విజయంసాదించిన క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# నిరంతరం త్రీఫేస్ కరెంట్ ప్రారంభం

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని మోక్షగుండం 11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ సిఎండి జనార్దన్ రెడ్డి సందర్శించి ఇటీవల కాలంలో ఆర్‌డి ఎస్‌ఎస్ పనులను పర్యవేక్షించారు. మోక్షగుండం సబ్ స్టేషన్ పరిధిలో నిరంతరం త్రీఫేస్ కరెంటు సప్లై చేసే దానికి ఇటీవల పనులు పూర్తయినందువల్ల బటన్ నొక్కి కరెంటు సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు ఆర్డీఎస్ఎస్ పథకంలో భాగంగా 840 కోట్లు మంజూరయ్యాయని



పనులు చక చక జరుగుతున్నాయన్నారు. కరెంటు ఆదా చేసేందుకు ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి ట్రాన్స్ఫార్మర్లు మరియు స్తంభాలను మార్చడం వలన కరెంటు ఆదా చేసుకోవచ్చు అన్నారు ఈ పథకానికి సెంట్రల్ గవర్నమెంట్ 60% మరియు ఆంధ్రప్రదేశ్ డిస్కాంట్ 40% భరిస్తుందన్నారు. ఈ పథకం వల్ల మోటార్లు వాడుకునే వాళ్లకు తొమ్మిది గంటల సరఫరా నిరంతరం ఉంటుందన్నారు అలాగే గృహ అవసరాలకు 24 గంటల కరెంటు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కేవిజి సత్యనారాయణ, ఎస్ఈ ఒంగోలు కే.వెంకటేశ్వర్లు, ఈఈ కన్స్ట్రక్షన్ ఒంగోలు పి.నాగేశ్వరరావు, ఈఈ ఆపరేషన్ మార్కాపురం, మండల ఏఈ హెల్పర్లు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరిన శివ స్వాములు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో దర్శి పోవు రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి క్షేత్రంలో శివ స్వాములు శ్రీశైల మల్లికార్జున స్వామికి ఇరుముడి కట్టుకొని పాద యాత్రగా బయలు దేరి వెళ్లారు. డాక్టర్ గురుస్వామి పాద యాత్రను ప్రారంభించారు.



## ఆరోగ్యశ్రీ అవగాహన కార్యక్రమం లైవ్‌లో సచివాలయ సిబ్బంది

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మెగా ఆరోగ్యశ్రీ రాంఛను సోమవారం ప్రారంభించడం అవి సచివాలయ కార్యాలయంలో లైవ్ ద్వారా ప్రజలకు చూపించే విధంగా చేపట్టడం జరిగింది అని వావిలేటిపాడు పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే లక్ష్యమని గ్రామ వాలంటీర్లు సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పాల్గొన్నారు.



## 20న జాతీయ గ్రామీణ ఉపాధి హామీపై చర్చా వేదిక

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో జరుగుతున్న 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక ఈ నెల 20వ తేదిన మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో జరుగుతుంది ఎంపీడీవో సుకుమార్ తెలిపారు. 2022-23వ ఆర్థిక సంవత్సరానికి గాను మండలంలోని 21గ్రామ పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులను గత వారం రోజులుగా పరిశీలించి వారి దృష్టికి వచ్చిన విషయాలు ప్రజావేదికలో తెలియచేస్తారు. ఈ కార్యక్రమానికి జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు శినారెడ్డి, ప్రీసైడింగ్ అధికారిగా హాజరవుతారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీస లు, ప్రజాప్రతినిధులు, ఉపాధి వేతన దారులు, పత్రికా విలేకరులు హాజరు కావలసినదిగా తెలియజేయువారు కార్యక్రమ అధికారి, ఎంపీడీఓ సుకుమార్ తెలిపారు.

## రెండో రోజు కొనసాగిన పెన్‌డౌన్

పర్చూరు, మేజర్ న్యూస్: సమగ్ర శిక్షా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెన్ డౌన్ కార్యక్రమం రెండో రోజు కూడా విజయవంతంగా కొనసాగిందని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సాయికుమార్ అన్నారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం కూడా పెన్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ మాకు ఉన్న డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడు లేని విధంగా పార్టీ కుల మతాలకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి ప్రామాణికంగా సంక్షేమ పథకం అందిస్తున్నారని కనిగిరి శాసనసభ సభ్యులు బుర్ర మధుసూదన్ అన్నారు సోమవారం మండల పరిధిలోని రాళ్లపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్ర నవరత్న పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందిన ప్రభుత్వ అభివృద్ధికి ఇంటింటికి వెళ్లి వివరిస్తూ వారికి బుక్లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లున్నారు. అర్హులైన ఉండి ఎవరికైనా ప్రభుత్వ పథకాలు రాకుంటే తమ దృష్టికి తీసుకురావాలి అని కోరారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యతిస్తూ ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారని ఎమ్మెల్యే బుర్ర అన్నారు. ముఖ్యంగా విద్యా వైద్య రంగాల్లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నారు జగనన్న లేఔట్లు చేసి



అందరికి సొంతింటి కలలను సహకారం చేస్తున్న ఘనత కూడా ముఖ్యమంత్రి పూలతో స్వాగతంపల్లి అక్క చెల్లెమ్మలు ఆనందం కోసం మీ సేవకునిగా పనిచేస్తానని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి, సింగల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు గిద్ద బ్రహ్మయ్య, సర్పంచ్ జేమ్స్, వైఎస్ఆర్ సీపీ నాయకులు నాగూర్ యాదవ్, గంజి రవీందర్ రెడ్డి, జేమ్స్ నాని, వెంకటరమణయ్య, దేవ సహాయం, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## అమర్‌నాథరెడ్డిని కలిసిన సంజీవరెడ్డి



పొదిలి,మేజర్‌న్యూస్ : జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు రేలా అమర్‌నాథరెడ్డిని, విద్యార్థి విభాగం జిల్లా సెక్రటరీ ఏలూరి సంజీవరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో అమర్‌నాథ రెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 3వ రోజుకు చేరిన సమగ్ర శిక్ష అభియాన్ సమ్మె

కంభం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కంభం విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మూడు రోజుల నుండి సమగ్ర శిక్ష అభియాన్



ఉద్యోగస్తులు చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరింది. కథలని 'కలం', మెదలని 'మౌస్' విద్యా వ్యవస్థలో పలు కీలక అంశాలను స్తంభింప చేశాయి. తమ న్యాయమైన కోరికలు తీర్చాలంటూ సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు చేపట్టిన "పెన్ డౌన్" నిరసన కార్యక్రమం నేటికి 3 రోజులుగా కొనసాగుతోంది. సమగ్ర శిక్షా సిబ్బంది తమ తమ విధులను బహిష్కరించి, సహాయ నిరాకరణతో, సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారు. సోమవారం స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరారు.

## మత్స్యకారుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కందుకూరు,మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని ముత్తరాశిపాలెం కు చెందిన మత్స్యకార సంఘం సీనియర్ సభ్యుడు చింతరబోయిన మాల్యాద్రి అనారోగ్యం కారణంగా ఆదివారం రాత్రి తన నివాసంలో మృతి చెందారు. మాల్యాద్రి పార్థీవ దేహానికి సోమవారం ఉదయం మత్స్యకార సంఘం సభ్యులు నివాళులు అర్పించి సంతాపాన్ని తెలియజేశారు. కందుకూరు మత్స్యకార సంఘం తరపున మట్టి ఖర్చులకు గాను 10'000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేసారు. సంఘంలోని సీనియర్ సభ్యుడైన మాల్యాద్రి ఆకస్మిక మృతి చాలా బాధాకరమని మత్స్యకార సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు తెలిపారు. కందుకూరు మత్స్యకార సంఘానికి ఆయన మృతి తీరని లోటని మాల్యాద్రి కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం నాయకులు, సభ్యులు రుద్రబోయిన నరశింగరావు, మోసంగి కోటేశ్వరరావు, పంది పోతురాజు, కొండెబోయిన శ్రీనివాసులు, రుద్రబోయిన రాజు, చింతరబోయి నాగమల్లి, మోసంగి ప్రసాద్, పంది మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.2,45,347లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 2,45,347 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి.రమణారెడ్డి తెలిపారు. వీటిలో పూజాటికెట్ల విక్రయంద్వారా 68,610 లడ్డుప్రసాదం అమ్మకం ద్వారా 22,760 శాశ్వత అన్నదాన పథకానికి 1,03,845 దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి 39,116 ఇతర విరాళంగా 11,016 రూపాయలు వచ్చినట్లు శాశ్వత అన్నదాన పథకానికి పి.సి.పల్లె మండలం చినవరిమడుగు వాస్తవ్యులు వీరపనేని చిననరసింహ శ్రీమతి ధనలక్ష్మి దంపతులు రూ.47,001లు దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ సమక్షంలో అందజేసినట్లు ఇఓ రమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా దాతలను స్వామివారి పట్టువస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.వెంకటరావు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా అభయాంజనేయస్వామి విగ్రహావిష్కరణ

చీరాల రూరల్, మేజర్‌ఊన్యూస్: మండలంలోని ఈపూరుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన అభయాంజనేయస్వామి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వైభవంగా నిర్వహించారు. స్థానిక బ్రిడ్జి పక్కనే ఏర్పాటు చేసిన అభయాంజ నేయస్వామి విగ్రహావిష్కరణకు ముఖ్య అతిధిగా శాసన సభ్యుడు కరణం బలరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా వేదపండితులతో కమిటీ సభ్యులు శాస్త్రోక్తంగా భారీ అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని వేద మంత్రాలతో ఆవిష్కరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీని వాసరావు, ఆసాది అంకాలరెడ్డి, బండారు శివపార్వతి, బిట్రా శ్రీనివాసరావు, శీలం వెంకటేశ్వర్లు, బండారు జ్వాల తదితర వైసీపీ నాయకులు, కమిటీ సభ్యులున్నారు.



## సమగ్ర కాంటాక్ట్ సిబ్బంది సమ్మెబాట

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈ నెల 20 తేది నుంచి సమగ్ర కాంటాక్ట్ సిబ్బంది సమ్మెబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కార్యాలయం సిబ్బంది



సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16వ తేదీ నుంచి పెన్డౌన్ కార్యక్రమం చేపట్టిన ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపో వడం విడ్డూరంగా ఉందని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరిచి సమగ్ర శిక్షణ కాంట్రాక్టర్ సిబ్బందికి సమానం పని సమాన వేతనం ఉద్యోగ భద్రత కల్పించే విధంగా సహకరించాలని సిబ్బంది నిరసనలు పేర్కొన్నారు. తమ డిమాండ్‌ను ప్రభుత్వం పరిష్కారం అయ్యేంతవరకు ఈ సమ్మెబాట చేస్తూనే ఉంటామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# 22, 23వ తేదీల్లో ఏపీకి కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు రాక

- జిల్లా కలెక్టర్, ఎస్పీలతో సమీక్ష సమావేశాలు
- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు రాష్ట్రానికి వచ్చి ఈనెల 22, 23వ తేదీల్లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్ష సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, ఎస్పీ మలికా గార్గ్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, ఏ.ఎస్పీ నాగేశ్వరరావు, డిఆర్‌ఓ ఆర్. శ్రీలత, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ఇతర ఈ.ఆర్.వో.లు, జిల్లా ఎన్నికల విభాగ అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన క్లెయిమ్స్ పరిష్కార తీరు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, స్ట్రాంగ్ రూముల గుర్తింపు, ఇతర ఏవైనా పరిశీలన కోసం అదనపు సమయం అవసరం, భద్రత బలగాల మోహరింపు తదితర అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు సమీక్షించనున్నారు. ఈ నేపథ్యంలో అన్ని జిల్లాలలోని పరిస్థితిపై ముఖేష్ కుమార్ మీనా ఆరా తీశారు. జిల్లాల యంత్రాంగం సన్నద్ధమైన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుక



బాపట్ల టౌన్ మేజర్ న్యూస్: ఆడే వంశి,ఆడే వంశి, షాలేం రాజు, రాజేంద్ర మిత్ర బృందం ఆధ్వర్యంలో బాపట్ల పట్టణం విలియం బూత్ కాలేజి గ్రౌండ్స్ నందు నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ . ముందుగా భారీ బైక్ ర్యాలీతో బాణ సంచాతో సెమీ క్రిస్మస్ ప్రాంగణం కుచేరుకున్నారు. అనంతరం మిత్ర బృందం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. 5డినామినేషన్ చర్చి లోని నిరుపేద మహిళలకు, వృద్దులకు దుప్పట్లు పంపిణి చేశారు.







# శిద్దా రాఘవరావు ఇంట వైభవంగా అఖండ పడిభజన

**పాల్గొన్న మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు**

**పూజల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న సర్వ దీక్షాస్వాములు, హాజరైన ప్రముఖులు**

**మార్మోగిన అయ్యప్పస్వామి, దుర్గాదేవి సంకీర్తనలు, భజనలు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: అయ్యప్పస్వామి, దుర్గా దేవి అమ్మవారి అఖండ పడి భజన ఒంగోలు నగరంలో మాజీమంత్రి, వైసీపీ నాయకులు శిద్దా రాఘవరావు నివాసంలో సోమవారం రాత్రి అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అరటి బోదెలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన మండలంలో కొలువుదీరిన శ్రీ గణపతి, శ్రీ అయ్యప్పస్వామి, దుర్గామాత, శివ పరమాత్మ, వెంకటేశ్వర స్వామి, లక్ష్మి అమ్మవారు, సుబ్రహ్మణ్యం స్వామి దేవతామూర్తులకు శిద్దా రాఘవరావు దంపతులు, టీటీడీ పాలక మండలి సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ దంపతులు విశేష పూజలు నిర్వహించారు.

ముందుగా టీటీడీ పాలక మండలి సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ శ్రీ హరిహర క్షేత్రం చీమకుర్తి నుంచి శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో, మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల నడుమ శ్రీ అయ్యప్పస్వామి మూలవిరాట్టును ఒంగోలు పడిపూజ మండపానికి ఊరేగింపుతో తీసుకొచ్చారు. శిద్దా రాఘవరావు దంపతులు, వేద పండితులు నెలబోట్ల రామకృష్ణ శాస్త్రి, గోపాల్ గురుస్వామి స్వామి వారిని మండపంలో ఆశీనింపజేసి, అనంతరం మండపంలో కొలువుదీరిన సకల దేవతలకు విశేష పూజలు నిర్వహించారు. గణపతి పూజ, సహస్రనామార్చన, కుంకుమార్చనలు, అభిషేకాలు, 18 మెట్లకు అఖండ మహా హారతి పడి పూజ వైభవంగా నిర్వహించారు. శాంభవి భక్త సమాజం ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి, దుర్గాదేవి భక్తి పాటలు ఆలపించారు.

అయ్యప్పస్వామి మహా పడి భజన అనంతరం సర్వ దీక్షా స్వాములకు,భక్తులకు తీర్థప్రసాదాలు, భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా రాఘవరావు కుటుంబ సభ్యులు, చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం, జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఓ. ఎం. శివరామ్, సరస్వతి విద్యా సంస్థల చైర్మన్ రమణారెడ్డి, పోతుల సురేష్, ఒంగోలు నగర వర్తక, వాణిజ్య అసోసియేషన్ ప్రతినిధులు, గ్రానైట్ వ్యాపార రంగాల ప్రముఖులు, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, జేసిస్ ఇంట్రర్నేషల్ ప్రతినిధులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, డి.టి.సి సుశీల, ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ సూపరింటెండెంట్







ఇంజనీర్ కె.వి.సత్యనారాయణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, జిల్లా నలుమూలల నుంచి సర్వ దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులో అర్జీలను పరిష్కరించాలి

- 'స్పందన', 'డయల్ యువర్'లో జేసీ శ్రీనివాసులు అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్పందనలో వచ్చిన ప్రతి అర్జీ కచ్చితంగా పరిష్కారమవ్వాలని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో 'స్పందన', 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో సుమారు 250 అర్జీలు వచ్చాయన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి, నిర్దిష్ట వ్యవధిలోపు పరిష్కరించాలన్నారు. అర్జీలను పరిష్కరించడంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఆయన చెప్పారు. పిటిషన్లు రీఓపెన్ కాకుండా చూడాలన్నారు. అర్జీలను పరిష్కరించలేని



పక్షంలో వారికి అర్థమయ్యేలా వివరించాలన్నారు. అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు.

ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రజలు ఫోన్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. వీటి పై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు.

**కొన్ని అర్జీలు పరిశీలిస్తే....**

1. కనిగిరి మండలం పునుగోడు గ్రామం నుంచి ఎం. సుబ్బారెడ్డి ఫోన్ చేశారు. తమ భూమి సర్వే నెం.272 కు సంబంధించి అడంగళ్, 1బి రావడం లేదని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను పరిష్కరించాలని కనిగిరి మండల తహశీల్దారు ఆయన ఆదేశించారు.
2. పొదిలి మండలం మల్లవరం గ్రామం నుంచి ఎన్. వెంకట రెడ్డి ఫోన్ చేశారు. తమ భూమికి సంబంధించిన సమస్య ఆర్.డి.ఓ. కోర్టులో ఉందని, వి.ఆర్.ఓ. వేరేవారి పేరు మీద పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చారని, పూర్తి స్థాయి విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్ను కోరారు. ఈ సమస్యపై సమగ్ర విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని పొదిలి మండల తహశీల్దారు జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.
3. గిద్దలూరు మండలం సంజీవరావుపేట గ్రామం నుంచి జి. వెంకటేష్ ఫోన్ చేశారు. తమ గ్రామంలో త్రాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని సమస్యను పరిష్కరించాలని జాయింట్ కలెక్టరు కోరారు. ఈ విషయంపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ సమస్యను పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, విజయ సుగుణమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కాపుసేవా ట్రస్టుచే అల్పాహారం పంపిణీ

చీరాల, మేజర్‌న్యూస్: భవన నిర్మాణ కార్మికులకు కాపు సేవా ట్రస్టు ఆధ్వర్యంలో రావూరి బాలాజి అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని ఈపూరుపాలెం మార్కెట్ సెంటర్ వద్ద సోమవారం తెలుగుదేశం మరియు జనసేన నాయకుల ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికులకు మరియు భవన నిర్మాణ కార్మికులకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా



నియోజకవర్గ టిడిపి యువనేత యం అమర్నాథ్ మాట్లాడుతూ నిద్రలేచిన వెంటనే పొట్ట కూటి కోసం పనులను అంది పుచ్చుకునేందుకు అసంఘటిత కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు కూడలి వద్దకు వస్తుంటారని వారి ఆకలిని తీర్చేందుకు కాపు సేవా ట్రస్టు ప్రత్యేక చొరవ చూపడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంజి పురుషోత్తం, అవ్వారు సాంబయ్య, తేలప్రోలు నాగేశ్వరరావు, విష్టుమొలకల మధుబాబు, అడ్డగడ్డ రామయ్య, కౌతారపు జనార్ధనరావు, రావూరి బాలాజి స్వామి, కిరణ్ తేజ, పసుపులేటి సాయి, బుద్ధి శ్రీహర్ష, బూడిద వరం, భాష, ఆలా శ్రీధర్, వెంకళపల్లి భాగ్యలక్ష్మి, చక్రవర్తి తోట, పింజల సంతోష్, ఆర్కే నాయకుడు తదితర టిడిపి, జనసేన నాయకులున్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: పార్కు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి సూచించారు. స్థానిక 31వ వార్డులో జరుగుతున్న పార్కు అభివృద్ధి పనులను సోమవారం కరణం బలరాం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ



అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేస్తూ పనులు వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, సల్లూరి అనిల్, కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్, జంగా ప్రేమ్ కుమార్, బొల్లాపల్లి అనిల్ తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీఎంపిఎస్ వినతి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః గొర్రెలకు తాగునీటి సమస్యను పరిష్కారం చేయాలని, ప్రతి గ్రామంలో బోర్లు వేసి నీటి తొట్లు కట్టించడం కోసం జిల్లా పరిషత్ ద్వారా ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని, రాష్ట్ర వ్యాప్తంగా యాక్సిడెంట్లు, వివిధ రకాల జబ్బులు, ప్రకృతి వైపరీత్యాలు జరగడం వలన జీవాలు చనిపోయి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నామని, కావున వైయస్ఆర్ పశునష్ట పరిహార పథకంను పునరుద్దరించి, అన్ని జీవాలకు ప్రభుత్వమే ఉచితంగా భీమా



చేయాలని, పెండింగ్‌లో ఉన్న పశు నష్టపరిహారం నిధులను వెంటనే విడుదల చేయాలని, గొర్రెలు, మేకలు రాత్రి బసలకు 90 శాతం సబ్సీడితో ఉపాధి హామి నిధులతో షెడ్లు నిర్మించాలని, గొర్రెలు, మేకల సంఖ్యకు అనుగుణంగా అన్ని రకాల నాణ్యమైన టీకాలు ఉచితంగా సరఫరా చేయాలని, గొర్రెల కాపరుల రక్షణ కోసం సామాజిక రక్షణ చట్టాన్ని తేవాలని తదితర సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ సోమవారం పశువైద్యాధికారి డాక్టరు.ప్రశాంతికి వినతిపత్రాన్ని గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతయ్య, మండల కార్యదర్శి తాళ్లూరి శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు యం.శ్రీను, కె.ఆంజనేయులు, ఎం.ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# పేదల కోసం జగనన్న ఆర్థికభరోసా

### -ఎమ్మెల్యే మానుగుంట మహిధరరెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్: పేద ధనిక వర్గాల మధ్య అసమానతలు రూపుమాపేందుకు ఆర్థిక బలహీన వర్గాలకు వివక్షత లేకుండా సంక్షేమాన్ని అందించిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ప్రతి ఒక్కరి మధ్య ఆర్థిక అసమానతలు తొలగిపోయే వరకు భరోసా కల్పిస్తున్నారని శాసన సభ్యులు మానుగుంట మహిధరరెడ్డి అన్నారు. స్థానిక బిలాల్ నగర్ సచివాలయం వద్ద జరిగిన సభలో





ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు లక్షల ఇరవై వేల కోట్ల రూపాయలు సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగింది అని అన్నారు ఎన్ని అనానుకూల పరిస్థితులు నెలకొన్నా ఆసరా, చేయూత, సున్నా వడ్డీ,అమ్మ ఒడి, విద్యా దీవెన లాంటి ఏ ఒక్క పథకం ఆగిన సందర్భం లేదన్నారు ఇచ్చిన హామీలను తొంబై తొమ్మిది శాతం సకాలంలో పూర్తి చేసిన ఏకైక సియం అని అన్నారు రాష్ట్ర ప్రగతికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమం అభివృద్ధి తోడ్పడితే ఆంధ్రప్రదేశ్ కి తిరిగి మరలా జగన్ ను ఆశీర్వదించాలని కోరారు. యస్ సి పేదలకు అసైన్డ్ భూములపై హక్కులు కల్పించింది, ఆరోగ్య శ్రీ పరిమితిని ఇరవై ఐదు లక్షల రూపాయలు పెంచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని అరవై ఆరు శాతం మంది ప్రజలు మరలా కావాలని కోరుకుంటున్నారు అని అన్నారు స్థానిక సచివాలయం పరిధిలో దాదాపు పన్నెండు కోట్ల రూపాయల విలువైన సంక్షేమం అభివృద్ధి అందించడం జరిగింది అని అన్నారు. జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ జగనన్న సీఎం అయ్యాక ప్రజల ముంగిటకు పరిపాలన సౌలభ్యం కోసం వాలంటీర్లు, గృహసారథులు నియమించి అర్హులైన వారికి లబ్ది చేకూర్చే విధంగా చర్యలు తీసుకున్నారు అవి ఇప్పుడు ఫలితాలు వస్తున్నాయి అని అన్నారు. పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న ను, నియోజకవర్గం లో మానుగుంట మహిధరరెడ్డిని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమానికి మున్సిపాలిటీ మేనేజర్ చంద్రమోహన్, కృష్ణ బలిజ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాశం కుమారి, బి సి సెల్ జిల్లా అధ్యక్షులు జాజుల కోటేశ్వరరావు, గణేషం గంగిరెడ్డి, పాశం కొండయ్య, పల్నాటి చెన్నయ్య, భోగిశెట్టి దత్తాత్రేయ, పాశం పాకనాటయ్య, షేక్ హమీద్, నగళ్ళ నారయ్య, పఠాన్ ఆయూబ్ ఖాన్, పెయ్యల వెంకట రమణయ్య తలారి ప్రసన్న కుమారి పాల్గొన్నారు.

# సబ్‌కలెక్టర్ ఆఫీసు ముందు బైఠాయించిన అంగన్‌వాడీలు





కందుకూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీల సమ్మె పై రాష్ట్ర ప్రభుత్వం సరైన హామీ ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ,మానవహారం, సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు బైఠాయింపు నిర్వహించారు. సోమవారం సమస్యలు పరిష్కరించాలని ఉద్యమాన్ని తీవ్రతరంచేశారు. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద కార్యక్రమంలో డివిజన్‌లోని అన్ని మండలాల అంగన్‌వాడీలు, వర్కర్లుపాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని నిరసించారు. అంగన్వాడీలు నిరవధిక సమ్మె ఏడు రోజుల నుండి చేస్తున్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటని నినదించారు. అంగన్వాడీ కార్యకర్తలను ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి జీ వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు జీవిబి కుమార్,ఎస్.ఏ.గౌస్ తోపాటు అంగన్వాడి లీడర్లు ఆర్.సరస్వతి, వాకా.లతా రెడ్డి, ప్రభావతి తదితరులు మాట్లాడారు. అనంతరం సబ్ కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చి, తమ సమస్యలను వివరించారు. అనంతరం పట్టణంలో కలెక్టర్ ఆఫీస్ వద్ద నుండి ఓవి రోడ్, పోస్ట్ ఆఫీస్ సెంటర్, పామూరు రోడ్, ప్రభుత్వ హాస్పిటల్ మీదగా బైపాస్ రోడ్, సుందరయ్య భవన్, అంకమ్మ గుడి నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి రామ్మూర్తి,ఎస్ పవన్ కుమార్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దువ్వూరి జాన్, డిఎం రాయుడు, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర నాయకురాలు ఏ. అనురాధా, కందుకూరు, ఉలవపాడు ప్రాజెక్టు లీడర్లు ఎస్ కే. రహంతున్నీసా, రాజేశ్వరి, సిహెచ్ ఇందిరావతి, అన్ని మండలాల నాయకులు ఎస్ కే పద్మజ, బీ మార్తమ్మ, ఉమామహేశ్వరి,గీత, సిహెచ్ పద్మజ, ఎం పద్మ, జి శశి, నాగమణి, సిహెచ్ రమాదేవి, కాకర్లపూడి శైలజ, డి వరలక్ష్మి, డి రమాదేవి,పర్రె తిరుపతమ్మ, పంతగాని రమణ పాల్గొన్నారు

## సీఎం అంగన్‌వాడీలను మోసం చేశారు

కారంచేడు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి అంగన్‌వాడీ కార్యకర్తలను మోసం చేశారని మాజి మార్కెట్ యార్డు ఛైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి ధ్వజమెత్తారు. అంగన్‌వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం కూడా అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రదర్శన నిర్వహించి అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి నరేంధ్ర, యార్లగడ్డ సాయికృష్ణ, పాతూరి శివరాం, పి కొండయ్య, పి అనిత, రాణి తదితర టిడిపి నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలున్నారు




## కాల్షియంతో కూడిన ఆహారం భుజించాలి

చీరాల, మేజర్‌న్యూస్: ఎముకల బలానికి కాల్షియంతో కూడిన ఆహార పదార్ధాలు భుజించాలని ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ కృష్ణ చైతన్య చౌదరి సూచించారు. పల్స్ ఫార్మా వారి సహకారంతో సోమవారం స్థానిక శ్రీకామాక్షి కేర్ హాస్పటల్‌లో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పటల్ అధినేత తాడివలస దేవరాజు మాట్లాడుతూ సుమారు 100 మందికి ఎముకల సాంధ్రత పరీక్షలను ఈ వైద్య శిభిరంలో ఉచితంగా అందజేశామని, దీంతో పాటు ఉచితంగా మందులు పంపినీ చేశామన్నారు. పర్మినెంట్ డాక్టర్ల బృందంతో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నవీన్‌కుమార్, ఆర్ధోపెడిక్ సర్జన్ డాక్టర్ కృష్ణ చైతన్య చౌదరి, జనరల్ సర్జన్ డాక్టర్ శ్యాంబాబు, ఈయన్‌టి నెఫ్రాలజీ మరియు యూరాలజీ వైద్య సేవలతో పాటు అన్ని రకాల ఆపరేషన్లు ఆరోగ్య శ్రీ ద్వారా శ్రీకామాక్షి కేర్ హాస్పటల్‌లో చేస్తున్నామని తెలిపారు.



## జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం వగ్గంపల్లి రోడ్ సేఫ్టీ ఇంజనీర్ ఎన్.శివత్ కుమార్ విద్యార్థులు నేషనల్ హైవేలో చాలా జాగ్రత్తగా రోడ్ సేఫ్టీని పాటించకపోవడంతో చాలా ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోయారు అని తప్పని సరిగా అప్రమత్తంగా ఉండాలి అని తప్పని సరిగా రోడ్ సేఫ్టీ నియమాలను పాటించాలి అని కోరారు. అనేక రోడ్ సేఫ్టీ అంశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, ఈఈఈ హెడ్ వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ ఎస్‌పిఓ సురేష్ కుమార్, వివిధ విభాగాధిప తులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందితోపాటు ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒంగోలుకు చేరిన అమర్‌నాథ్ పాదయాత్ర



ఒంగోలు, మేజర్‌న్యూస్: చిరకాలంగా వడ్డెర్లు ఆర్థిక , సామాజిక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో చాలా వెనుకబడి ఉన్నందున 1974 వరకు ఎస్టీ కేటగిరిలో ఉన్న వడ్డెర కులాన్ని బిసి-ఎ చేర్చినందు వలన వెనుక బాటు తనంలో మగ్గిపోతున్నారు. ఇందు నిమిత్తం తురక అమర్నాథ్ తిరుపతి శ్రీవారి సన్నిధి నుండి కనక దుర్గమ్మ గుడి వరకు విజయవాడ వరకు ఎస్టీ రిజర్వేషనే లక్ష్యంగా వడ్డెర సభ్యులతో కలసి పాదయాత్రను చేస్తూ సోమవారం ఒంగోలుకు చేరుకున్నారు. తన్నీరు ఆంజనేయులు, కుంచాల కోటయ్య, కుంచాల కోటేశ్వరమ్మ, టివి రమణయ్య, తన్నీరు నాగేశ్వరరావు, గుంజి ఏడుకొం డలు, బెల్లంకొండ అశోక్, గుంజి నాగలక్ష్మి, టి.సుశీల, శివకుమార్‌లతో పాటు వివిధ కాలనీల నుండి వచ్చిన వడ్డెర కులస్తులు అందరూ పాల్గొని ర్యాలీ నిర్వహిం చారు. ప్రభుత్వం వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై పునరాలోచన చేయాలని సిద్ధాంత పరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## నేడు యువతకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై శిక్షణ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్రమైన ఒంగోలు లో దళిత బహుజన రిసోర్సెంటర్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత యువకులకు ఏపీపీఎస్సీ డిసి స్కిల్ డెవల ప్మెంట్ శిక్షణపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు కలెక్టరే ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ప్రెస్ క్లబ్‌లో నిర్వహిస్తున్నట్లు దళిత బహుజన సెంటర్ ముండ్లమూ రు, తాళ్లూరు మండలాల ఏరియా కోఆర్డినేటర్ జి.వెంక ట్రావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు జరిగే సదస్సును ముండ్లమూరు తాళ్లూరు మ ండలాల యువతీ, యువకులు సద్వినియోగం చేసు కో వాలని ఆయన కోరారు. నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగ అవకాశాలు వస్తాయని రకరకాల వృత్తి కోర్సుల్లో నైపుణ్య ం నేర్చుకొని ఉద్యోగం పొందాలని ఆయనసూచించారు.

## కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని అంజయ్య రోడ్డులో గల లాజిక్ అకాడమిలో గ్రూపు-2, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు లాజిక్ అకాడమి సంస్థ డైరెక్టర్ పాలపర్తి విజయభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, పేద విద్యార్థినీ విద్యార్థులకు 75 రోజుల పాటు పేద విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఉచిత శిక్షణ యందు ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 23వ తేదీ లోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9985839758ను సంప్రదించాలన్నారు.

# అసమర్థ మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 20ఛలో ఢిల్లీ




దర్శి, మేజర్‌న్యూస్: ఈనెల 20వ తేదీ ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టినట్లు ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పార్లమెంటును ముట్టడించినట్లు ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు సారధ్యంలో పెద్ద ఎత్తున యువతి, యువకులు పాల్గొన నున్నట్లు ప్రకాశం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకట కృష్ణారెడ్డి అన్నారు. ఈ నెల 13వ తేదీ ఆధునిక దేవాల యం ప్రజాస్వామ్య పరిరక్షణ ఆలయం పార్లమెంట్లో బిజెపి మైసూర్ ఎంపీ ఇచ్చిన పాస్‌తో ప్రవేశించి విజిటర్స్ గ్యాలరీలో నుంచి పార్లమెంట్ హాల్లోకి దూకి కలర్ గ్యాస్ వదిలి లోక్ సభ సభ్యుల్ని, పార్లమెంట్ సిబ్బందిని, పాత్రికేయుల్ని భయభ్రాంతు లకు గురిచేసిన సంఘటనపై ప్రధాని మోడీ చర్య చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రజాస్వా మ్యానికే మాయని మచ్చని అలాంటి ప్రధాని ఈ దేశానికి అవసరమా అని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి ప్రశ్నించారు. పార్లమెంట్లో ప్రధాని మోడీ లేకపోవడం అనుమానానికి తావిస్తుందని, రాహుల్ గాంధీ పార్లమెంట్లో ఉండడం యాదృచ్ఛికం కాదని ఆయన అన్నారు. ప్రధాని మోడీ చేతిలో ఈ దేశానికి రక్షణ లేకుండా పోయిందని, చివరకు పార్లమెంట్ల కు కూడా రక్షణ లేకపోవడం దురదృష్టకరమని, మోడీ హయాంలో అన్ని వ్యవస్థల కుప్పకూలిపోయాయని ఆయన తీవ్రంగా విమర్శిం చారు. ఈనెల 20వ తేదీ ఢిల్లీలో జరగనున్న పార్లమెం టు ముట్టడి కార్యక్రమానికి ప్రకాశం జిల్లా నుండి అధిక సంఖ్యలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కైపు కృష్ణారెడ్డి కోరారు.

## ఆరు మండలాల్లో ఉచిత మెగా వైద్య శిబిరాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: డాక్టర్ బ్రహ్మానందరెడ్డి గిద్దలూరు నియోజకవర్గంలో గిద్దలూరు, కంభం, రాచర్ల, బేస్తవారిపేట, కొమరోలు, అర్ధవీడు ఆరు మండలాలలో గ్రామ గ్రామాన ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా వైద్యం అందిస్తున్న పది రూపాయల డాక్టర్ డాక్టర్ బ్రహ్మానందరెడ్డి ఒక్కరే ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ప్రజల కోసం, ప్రజల అభివృద్ధి కోసం, డాక్టర్ బ్రహ్మానం దరెడ్డి గిద్దలూరు నియోజకవర్గం నుండి 2024లో జరుగు సాధారణ ఎన్నికలలో గిద్దలూరు శాసనసభ్యులు అభ్యర్థిగా పోటీ చేయుచున్నారు. ప్రతి గ్రామంలో డాక్టర్ బ్రహ్మానంద రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి ఒకరికి లేక ఇద్దరికీ ఉచిత వైద్యము అందించుట మరియు ఉచితముగా ఆపరేషన్లు చేయుటకు డాక్టర్ బ్రహ్మానందరెడ్డి ఉచిత అంబులెన్స్‌ను కూడా ఏర్పాటు చేశాడంటే ట్రావెలింగ్ ఖర్చు కూ డా ఆయనే భరిస్తున్నాడు. ఇటువంటి మహో న్నత మైన వ్యక్తిని గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా చేసుకుంటే మన మండలం మన గ్రామము అభివృద్ధి చెందుతుందని ప్రజల మనోభావాలు వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటివరకు పదివేలకు పైగా వివిధ రకాలైన ఆపరేషన్లు. 110 గ్రామాలకు పైన గ్రామాలలో ఉచిత వైద్య శిబిరమును ఏర్పాటు, 60 వేలకు పైగా రక్త పరీక్షలు మరియు ఉచితంగా వివిధ రకాలైన వ్యాధులకు మందులు, ఈ విధముగా సేవ చేయు డాక్టర్ బ్రహ్మానందరెడ్డిని మనము గెలిపించుకోవలసిన బాధ్యత మన మీద ఉంది. 2024 సాధారణ ఎన్నికల్లో మీ సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు.

## ఘనంగా మైనారిటీ హక్కుల దినోత్సవం




కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో కనిగిరి మండల సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి కే.భరత్ చంద్ర నేతృత్వంలో మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మైనారిటీ హక్కుల దినోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి 1992 డిసెంబర్ 18ని 'మైనారిటీల హక్కుల దినోత్సవంగా ప్రకటించిందని భారతదేశంలో మైనారిటీ హక్కుల దినోత్సవం ఏటా డిసెంబర్ 18న జరుపుకుంటారని వివక్ష, కులం, జాతి, మతం, జాతి మరియు అటువంటి స్థాయిల ఆధారంగా ఎటువంటి వివక్ష లేకుండా మైనారిటీ సమూహాల హక్కుల గురించి వారికి అవగాహన కల్పిం చడం ముఖ్య లక్ష్యమని అన్నారు. 1978లో ఐక్యరాజ్య సమితి కంటే ముందే మైనారిటీల కోసం జాతీయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలనే ఆలోచనను భారతదేశం ఊహించిందని ఇది 1992లో ప్రారంభమైందని తెలిపారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, ఫిజియోథెరపీ డాక్టర్ నాయబ్ రసూల్, దాసరి మురళి,మున్వర్,మైనార్టీ నాయకులు,ముస్లిం మత పెద్దలు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఇకి వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(రి:నెంబర్ ,హెచ్- 176, సిఐటి యుఅనుబంధం) ఒంగోలు రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎస్ఇకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిఐటియు నాయకులు జివి కొండారెడ్డి జి.రమేష్, జివి రాగయ్యలు అందజేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు నెల జీతం రూ.43162లకి పెంచాలని, నూతన షిఫ్ట్ ఆపరేటర్లకు, వాచ్మెన్‌గా పనిచేస్తూ షిఫ్ట్ ఆపరేటర్లుగా ప్రమోషన్ పొందిన వారికి పాత షిఫ్ట్ ఆపరేటర్లుతో సమానంగా జీతాలు పెంచాలని కోరారు. బిల్ కలెక్టర్లు, ఎస్పీఎం కార్మికులు, స్టోర్స్ ముఠా కార్మికులకు పీస్ రేటు పద్ధతిన కాకుండా కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీటర్ రీడర్స్‌కి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న అన్ని కేటగిరీల కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని చెప్పారు. డిబిటి కార్మికులకు ప్రమాదం సంభవిస్తే వైద్య సహాయం, సెలవులు, ఇవ్వాలని అన్నారు. సంస్థల్లో కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. మహిళా ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు ఐదు ప్రత్యేక సెలవులు వర్తింపజ యాలని అన్నారు. ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమం చేపడుతామని జీవి కొండారెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలియజేశారు.

## ధనుర్మాస పూజలు ప్రారంభం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అనుమలిపేటలో వేంచేసి యున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాల స్వామి దేవస్థానము నందు సోమవారం ఉదయం నుండి ధనుర్మాస పూజలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా స్వామి వార్ల మూర్తులను పుష్ప మాలలతో అలంకరించి పూజలు నిర్వహించారు. తదుపరి పురోహితులు దివి సీతారామ చక్రవర్తి, రాఘవేంద్ర సుధా పాణి పవన్ ఆధ్వర్యంలో గోదాదేవి పాసుర పారాయణ చేయడం జరిగింది. అదేవిధంగా ఆలయంలో వున్న శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామికి గారెలతో మాల అలంకరించి, ఆకు పూజ నిర్వహించారు. భక్తులు విశేషంగా హాజరై భజన నిర్వహిం చారు. తదు పరి భక్తులకు తీర్థ ప్రసాదములు అంద చేసినారు. ప్రత్తి చంద్ర శేఖర్, దుడ్డు వెంకటేశ్వర రావు, శేషగిరి రావు, సువర్చల, రాజ్యలక్ష్మి, జవ్వాజి లక్ష్మీ, నిర్మల, అనసూర్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు సీతారామ చక్రవర్తి మాట్లాడుతూ ఈ దేవస్థానం నందు నెల రోజులు పాటు ధనుర్మాస పూజలు నిర్వహించు కొనుచు, ముక్కోటి, భోగిరోజు స్వామి వారి శ్రీ చక్ర హోమము, కళ్యాణం విశేషంగా నిర్వంచబడునని, నెల రోజులు పాశుర పారాయణ చేయడం జరుగుతుందన్నారు.

## 20న వ్యాసరచన పోటీలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో పిడతల ఫౌండేషన్ తరపున భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్య దర్శి పిడతల వెంకట రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 25న భారత రత్న మాజీ ప్రధానమంత్రి హోటల్ బిహారి వాజ్పేయి పుట్టినరోజు సంద ర్భంగా గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశా లలు 8, 9, 10 తరగతి విద్యార్థులకు వ్యాసరచన ఆధునిక సమైక్యత వాది భారత ఆణిముత్యం అటల్ బిహారీ వాజ్పేయి అనే టాపిక్ మీద నిర్వహించు చున్నాము. పాఠశాలల యాజమాన్యులు విద్యార్థిని విద్యార్థులను ఈ వ్యాసరచన పోటీలకు పంపవలసిందిగా కోరుచు న్నాము. ప్రభుత్వ పాఠశాలలో గెలుపొం దిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అంది ంచబడును. ప్రైవేట్ పాఠశాలలో గెలుపొ ందిన విద్యార్థిని విద్యార్థులకు కూడా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమ తులు అందించబడును. వ్యాసరచన పోటీలు ఈనెల 20న వేదిక సాయి చైతన్య డిగ్రీ కళాశాల పరీక్షలకు హాజ రు విద్యార్థిని విద్యార్థులు ఉదయం 10:30కు పరీక్ష హాలుకు చేరుకొనవలెను. పరీక్ష సమయము ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు వివరాలకు సంప్రదించవలసిన చిరునామా కే.రా మిరెడ్డి కరస్పాండెంట్ అరుంధతి ఉన్నత పాఠశాల కృష్ణంశెట్టిపల్లె సెల్ నెంబర్ 98 66 88 16 95ను సంప్రదించాలన్నారు.

## సైబర్ నేరాలపై శిక్షణ



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని వేములకోట గ్రామంలో సోమవారం శిక్షణ డిఎస్పీ షేక్ శహబాజ్ గ్రామస్తులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సైబర్ నేరాల ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ప్రజ లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా ఫోన్‌కు ఓటిపి వస్తే తెలియని వ్యక్తులకు తెలపరాదు. దొంగతనాలు, అపరిచిత వ్యక్తులు సంచరిస్తే స్థానిక పోలీసులకు గానీ డయల్ 100కు గానీ తెలియజేయాలి. త్వరలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి వివాదాలు జరగకుండా గ్రామంలోని పెద్దలు అందరూ ఐక్యమత్యంతో మెల గాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ డిఎస్పీ వెంట గ్రామీణ ఎస్సై వెంకటేశ్వర నాయక్, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# యేసుక్రీస్తు మార్గం అనుసరణీయం

## జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు
## కేక్ కట్ చేసిన ఎస్పీ మలిక గర్గ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: యేసుక్రీస్తు మార్గం అనుసరణీయం అని జిల్లా ఎస్పీ మలిక గర్గ్ అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్‌లో నిర్వహించిన సెమి క్రిస్మస్ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ గారు హాజరై సెమి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి, అందరికి క్రిస్మస్ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియచేసి, క్రిస్మస్ క్యాండిల్ లైటింగ్ సర్వీస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి ఏడాది మాదిరిగానే సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అలాగే పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రధానంగా వారి ఆరోగ్యం పై సైతం ప్రత్యేక దృష్టి సారించి, పూర్తి ఆరోగ్య వంతులయ్యేందుకు ప్రత్యేకశ్రద్ధ వహించాలన్నారు. సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసిన అనంతరం జిల్లాలోని పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్పీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఎస్పీ తెలిపారు. అనంతరం ఎస్పీ స్వయంగా చిన్నారులు తయారుచేసిన పెయింట్, డ్రాయింగ్ గ్రీటింగ్ కార్డులను పరిశీలించి వారిని ప్రత్యేకంగా అభినందించి, బహుమతులను అందచేశారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డిపివో ఏవో సులోచన, ఎస్‌బి డిఎస్పీ మరియదాసు, ఏఆర్ డిఎస్పీ వెంకటేశ్వర రావు, డిసిఆర్ బి సిఐ భీమా నాయక్, ఐసిసిఆర్ సిఐ దుర్గాప్రసాద్, ఆర్ఐలు హరిబాబు, శ్రీ హరి రెడ్డి, సీతారామరెడ్డి, శ్రీకాంత్, పాస్టర్ యం.ప్రసాద్, పోలీస్ కమిటీ చర్చి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపట్నం గ్రామానికి మంచి రోజులు రావా...?

## - బిజెపి మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం -



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: కొత్తపట్నం గ్రామానికి మంచి రోజులు రావా...? అని బిజెపి మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో కొత్తపట్నం గ్రామం అనేది మండలానికి ముఖ్య గ్రామం. నిత్యం ఒంగోలు పరిసర ప్రాంతాలనుండి కొత్తపట్నం బీచ్‌కి వొచ్చే వాహనాలతో రద్దీగా ఉంటుంది. శని, ఆది వారాలలో, సెలవు దినాల్లో అయితే ట్రాఫిక్ జామ్ అయిపోయేటంత రద్దీగా వుంటుంది, కాని అంత రద్దీ వుండే రోడ్డు మాత్రం మాములు మారుమూల ప్రాంతాల్లో కంటే అన్యాయంగా సింగిల్ రోడ్డుతో అదికూడా గుంటలు తో అదీ వున్న కాస్త రోడ్డున ఆక్రమించి కట్టిన షాపులలో అభివృద్ధికి జీవిత కాల దూరంలో వుంటుంది. ఇంతపెద్ద మండలం అందులో పర్యాటక ప్రాంత బీచ్ రోడ్డు కొత్తపట్నం సెంటర్‌లోకి వస్తే మాత్రం ఇది ఊరేనా అన్నట్టు వుంటుంది. ఇదిలా వుంటే ఎప్పటికైనా ఫోర్ వే రోడ్డు వస్తుంది, లేక డబుల్ రోడ్డు అయినా వస్తుందిలే అనుకుంటూ కాలం గడుపుతున్న ప్రజలకు ఇప్పుడు కామెడీగా సింగిల్ రోడ్డు, మెయిన్ సెంటర్‌లో 23 అడుగుల రోడ్డు వేయడం ప్రారంభించారు. ఈ రోడ్డు వేపిస్తున్న నాయకులకు ఆత్మ సాక్షి అనేది పని చేస్తుందా....? ఇప్పుడు ఈ రోడ్డు వేయడం వలన తరువాత పెద్ద రోడ్డు వేపించే అవకాశం పోగొట్టడానికి మాత్రమే కదా.ఎవరికి ఉపయోగం లేదన్నారు. ప్రజలు తెలుసుకోవాలి ఇప్పుడు ఈ చాలీ చాలని సింగిల్ రోడ్డు వేయడం వలన ఇంకా ఒక పది సంవత్సరాలు వెనక్కు నెట్టడమే. ఇలా చాలి చాలని రోడ్లు వేసేటప్పుడు కొత్తపట్నం బీచ్‌కి ఎవరిని రానివ్వకుండా అడ్డుకొని ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయవచ్చని పేర్కొన్నారు. ప్రజలలో చైతన్యం తెచ్చే క్రమంలో ఈ సారి ఎలక్షన్స్‌లో బీజేపీ కంకణం కట్టుకుని ప్రజల తరపున పోరాటం చేస్తుంది అన్నారు.

# నిధులు ఇవ్వని బిసీ కార్పొరేషన్లు ఎందుకు..?

## కలెక్టరేట్ వద్ద బిజెపి వోబిసీ మోర్చా నిరసన



ఒంగోలు, మేజర్‌న్యూస్: నిధులు ఇవ్వని బిసీ కార్పొరేషన్లు ఎందుకని బిజెపి వోబిసీ మోర్చా నేతలు ప్రశ్నించారు. బిజెపి ఓబిసి జిల్లా అధ్యక్షులు తానికొండ సురేష్ యాదవ్ అధ్యక్షతన ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్‌తో పలువురు నేతలు పాల్గొని మాట్లాడుతూ ఈదేశానికి స్వాతంత్రం వచ్చి 77సంవత్స రాలు అయింది, అధిక శాతం కాంగ్రెస్ పార్టీ దేశాన్ని పరిపాలించిన విషయం తెలిసిందే కానీ ఆ పార్టీ బిసిలను చిన్న చూపు చూస్తున్నారన్నారు. బిసీల సంక్షేమాన్ని కాంగ్రెస్ పార్టీ విస్మరించిందన్నారు. బిసిలు ఎన్నో పోరాటాలు చేసి మండల్ కమీషన్ ద్వారా సాధించుకున్న 27శాతం రిజర్వేషన్‌లకు బిసి కమిషన్‌కు చట్టబద్దత కల్పించలేదన్నారు. నరేంద్ర మోడీ రూపంలో ఒక బిసి నాయకుడు దేశానికి ప్రధాన మంత్రి అయినతరువాతనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిసి కమిషన్ కు చట్టబద్ధత కల్పించిందన్నారు. ఈ రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కూడా బిసి కమిషన్ కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ పేరుకుకులానికి ఒక కార్పొరేషన్ చొప్పున 56 కార్పొరేషన్‌లు పెట్టి ఎలాంటి నిధులూ కేటాయించకుండా బిసిలను మభ్య పెడుతోందన్నారు. రాబోవు కాలంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమించి ఈ ప్రభుత్వ మెడలు వంచి బిసిలను బిజెపి వైపు మలుపుతామని ధీమా వ్యక్తంచేశారు.

ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు రాయపాటి అజయ్, రాంబాబు, రాజ శేఖర్. కటారి సుధాకర్ యాదవ్, కాటా రాధాకృష్ణ మూర్తి, తిరుమల, మోసెస్, రాము, నాగేంద్ర యాదవ్, శివ, సత్యవతి, రంగ నాథ్, సంజీవ కుమార్, మిరియం శ్రీనివాసరావు యాదవ్, దామోదర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# మాలధారణ స్వాములకు బిక్ష వసతి అభినందనీయం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో మాలధారణ చేసి దీక్షలు చేపట్టిన స్వాములకు మండలంలోని సి.ఎస్.పురం పట్టణానికి చెందిన గోపిశెట్టి హజరత్‌నాయుడు కుమార్తె నిక్షిత పుట్టినరోజు సందర్భంగా సోమవారం భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం పీఠం నందు ఇండ్ల వెంకటసత్యం ఆధ్వర్యంలో అయ్యప్ప, గోవిందా, శివ, ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు బిక్షవసతి కల్పించిన గోపిశెట్టి హజరత్ నాయుడు దంపతులను కుటుంబ సభ్యులను కుమార్తె నిక్షితను పీఠం గురుస్వాములు స్వామివారి పట్టువస్త్రంతో సత్కరించి అభినందనలు తెలుపుతూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్వాములు, పలువురు పాల్గొన్నారు.

# పెన్ డౌన్, సమ్మెకు ఏపిటిఎఫ్ మద్దతు



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని యం.ఆర్.సి కార్యాలయం వద్ద ఎస్.ఎస్.ఎ ఉద్యోగులు చేస్తున్న పెన్ డౌన్ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు వి.జనార్ధన్ రెడ్డి పాల్గొని వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మినిమం టైం స్కేల్ మంజూరు చేయాలని, పెండింగ్ జీతాలు, ప్రతినెల జీతాల్ని ఒకటవ తేదీన చెల్లించాలని, కాంట్రాక్టు ఉద్యోగుల్ని రెగ్యులరైజ్ చేయాలని, అవుట్సో ర్సింగ్ ఉద్యోగులకి ఎంటిఎస్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ దర్శి మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.రంగస్వామి, ఎస్.కోటేశ్వరావు, ఏపిటిఎఫ్ మండల శాఖ బాధ్యులు వి.రాఘవరావు, సిహెచ్ బసవయ్య, ఎంవి నరసింహం, ఎం.సాంబయ్య, తూము శ్రీనివాసరావు, వాకిచర్ల చక్రధర్, వేరువ శ్రీను, ఎస్ఎస్ఏ దర్శి యం.ఆర్.సి సిబ్బంది కోటేశ్వరావు, ఏసోబు, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, మల్లికార్జున, చిన్నబాబు, పాలంకి వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే అధిక లాభాలు పొందవచ్చు



మార్టూరు, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయంతోనే అధిక లాభాలు పొందవచ్చునని ప్రకృతి వ్యవసాయ, వెలుగు సిబ్బంది పేర్కొన్నారు. మండల పరిధిలోనే కోలలపూడి యూనిట్లో కోలలపూడి గ్రామంలో సోమవారం వెలుగు సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నేతృత్వంలోనే బృందం గ్రామంలో పర్యటించి వివిధ రకాల పంట పొలాలను పరిశీలించారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మహిళా రైతుల పొలాలను సందర్శించి, 20 సెంటు స్థలంలో వెంకటరత్నం అనే మహిళా రైతు 14 రకాల కూరగాయలను పండించి మంచి లాభాన్ని పొందుతుంది అని ఆ గ్రామంలో ఉన్న వివోఏలు వెలుగు సిబ్బందికి ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి తెలియజేయడం జరిగింది. ఆ పంట పొలాలలో పర్యటించిన వ్యవసాయ సిబ్బంది ఆ మహిళను అభినందించి, గ్రామంలో ఉన్న మహిళా రైతులందరూ ఏటీఎం మోడల్ సాగు చేయాలని కోరారు. అనంతరం వివిధ రకాల పంటలను పరిశీలించారు. గ్రామంలో పర్యటించిన వారిలో వెంకటస్వామి ఏ గ్రేడ్ మోడల్, సీసీ కోటమ్మ, డిఎల్ఎం టి.మోహన్, ఎంటి రాజశేఖర్, ఎంటి నీలం ప్రకాష్ కుమార్, ఎల్టు.రహిమున్, వివో ఏఎస్‌లు పాల్గొన్నారు.

# శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో మార్గశిర శుద్ధ షష్ఠి, సుబ్రహ్మణ్య సందర్భంగా ఆలయంలో ఉపాలయమైన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యే శ్వర స్వామి వారికి సోమ వారం ఉదయం 6 గంటల నుండి మహన్యాస పూర్వక రుద్రాభిషేకము, పంచామృతాభిషేకం, భస్మాభిషేకం చందనాభిషేకం, హరిద్రోదక భిషేకం కుంకుమాభిషేకములు శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు శంకరమంచి రామకృష్ణ శంకరమంచి ప్రసాద శాస్త్రి యాజ్ఞికంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ ఈదుపల్లి గురునాథరావు కార్యనిర్వహణాధికారి డి. రజనీకుమారి, సభ్యులు కుర్రా ప్రసాద్ బాబు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాద వినియోగము జరిగింది.